ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-06-2025 శుక్రవారం

22 వరల్డ్ రికార్డుల లక్ష్యంగా యోగాంధ్ర - చంద్రబాబు



## నేడు విశాఖ రానున్న ప్రధాని మోదీ - వేడుకలకు ఘన ఏర్పాట్లు



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశం మొత్తం యోగా మయంగా మారుతున్న తరుణంలో, ప్రధాని నరేంద్ర మోదీ భాగస్వామ్యంతో విశాఖపట్నం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. రేపు జూన్ 21న జరగనున్న యోగా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనడం కోసం మోదీ నేడు సాయంత్రం విశాఖ చేరుకోనున్నారు. ఇందుకోసం భద్రతా పరంగా, నిర్వహణ పరంగా అధికారులు భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. భద్రత, గౌరవ వందనాలతో ప్రధాని స్వాగతానికి సర్వం సిద్ధం ప్రధాని మోదీ ఈ సాయంత్రం ఒడిశా రాజధాని భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం 6.40 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి ఆయన నేరుగా తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయంలోని ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, పలువురు పార్లమెంట్ సభ్యులు ప్రధానికి స్వాగతం పలుకుతారు. రాత్రికి ప్రధాని తూర్పు నౌకాదళ అతిథి గృహంలో బస చేయనున్నారు. రేపు యోగా వేడుకల సమయ వివరాలు రేపు ఉదయం 6.25 కి ప్రధాని మోదీ రోడ్డు మార్గంలో ఆర్కే బీచ్‌కు చేరుకుని ఉదయం 6.30 నుంచి 7.50 గంటల వరకు యోగా విన్యాసాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారు. ఈ భారీ యోగా ప్రదర్శనలో సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. యోగా కార్యక్రమం ముగిసిన అనంతరం మోదీ ప్రసంగిస్తారు. అంతర్గత సమావేశాలు-ప్రాధాన్యతలపై దృష్టియోగా కార్యక్రమం అనంతరం ప్రధాని మోదీ తిరిగి ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఆఫీసర్స్ మెస్‌కి వెళతారు. అక్కడ ఉదయం 8.15 నుంచి 11.15 గంటల వరకు పలు కార్యక్రమాలను ప్రధాని కోసం రిజర్వ్ చేసి ఉంచారు.

## 22 వరల్డ్ రికార్డుల లక్ష్యంగా యోగాంధ్ర - చంద్రబాబు




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ నిర్వహించనున్న యో గాంధ్ర 2025 కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో నిలిచేలా విస్తృత ప్రణాళికలు సిద్ధం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తె లిపారు. ఈ నెల జూన్ 21న జరిగే ఈ మెగా ఈవెంట్ ద్వారా మొత్తం 22 వరల్డ్ బుక్ రికార్డులు సాధించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని వెల్లడించారు. ఇది కేవలం యోగా కార్యక్రమమే కాకుండా, రాష్ట్ర స్థాయిని ప్రపంచానికి చూపించే ఒక అరుదైన అవకాశం అని ఆయన పేర్కొన్నారు. విశాఖ బీచ్‌తో భోగాపురం వరకూ యోగా క్షేత్రం ప్రధాన కార్యక్రమం విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 26 కిలోమీటర్ల పరిధిలో వరకుజరగనుంది. ఈ విస్తీర్ణం లో సుమారు 3.5 లక్షల మందిని భాగ స్వాములుగా మందిని చేసి ఒకే సమయంలో యోగా చేయిం చేలా ఏర్పాట్లు జరుగుతు న్నాయని సీఎం తెలిపారు.

## ఇంగ్లీష్ సాధికారతను కల్పించే భాష : రాహుల్ గాంధీ

ఇంగ్లీష్ సిగ్గుపడే భాష కాదు అని, అది సాధికారతను కల్పించే భాష అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పించాలని రాహుల్ అభిప్రాయపడ్డారు. మానత్వాన్నికోరుకోవడం లేదు ఇంగ్లీష్ భాష మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ వ్యాఖ్యలకు ఇవాళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. ఇంగ్లీష్ సిగ్గుపడే భాష కాదు అని, అది సాధికారతను కల్పించే భాష అన్నారు. ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పించాలని రాహుల్ అభిప్రాయపడ్డారు. కానీ బీజేపీఆర్ఎస్ఎస్ ఆ భాషను పేద పిల్లలు నేర్చుకోకుండా చేస్తోందని, ఎందుకంటే ప్రశ్నించడం వాళ్లకు ఇష్టం ఉండదని, సమానత్వాన్ని వాళ్లు కోరుకోవడం లేదని రాహుల్ అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఇవాళ ఓ పోస్టు చేశారు. ఇంగ్లీష్ భాష ఆనకట్ట కాదు అని, అదో వారధి అన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇంగ్లీష్ గొలుసు కాదు అని, అది గొలుసుల్ని బ్రేక్ చేసే పరికరం అన్నారు. భారత దేశ పేద ప్రజలు ఇంగ్లీష్ నేర్చుకోవద్దన్న ఆలోచనలో బీజేపీఆర్ఎస్ఎస్ ఉన్నట్లు రాహుల్ ఆరోపించారు. మాతృభాష తరహాలోనే ఇంగ్లీష్ భాష ముఖ్యమైందని, ఎందుకంటే అది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుందన్నారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు. మాతృభాష మాట్లాడటంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కీలక కామెంట్స్ చేశారు. భారతీయ భాషల గొప్పతనాన్ని కాపాడాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఇంగ్లీష్ మాట్లాడేవారు త్వరలో సిగ్గుపడే రోజు వస్తుందని జోస్యం చెప్పారు. భారత దేశ పేద ప్రజలు ఇంగ్లీష్ నేర్చుకోవద్దన్న ఆలోచనలో బీజేపీ ఆర్ఎస్ఎస్ ఉన్నట్లు రాహుల్ ఆరోపించారు. మాతృభాష తరహాలోనే ఇంగ్లీష్ భాష ముఖ్యమైందని, ఎందుకంటే అది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుందన్నారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు. భారతీయ సంస్కృతిని కాపాడడంలో సాహిత్య పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ఇక, ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన పంచ ప్రాణ్ (ఐదు ప్రతిజ్ఞలు) గురించి కూడా ఆయన మాట్లాడారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందడానికి ఇది చాలా ముఖ్యమని తెలిపారు. పరిపాలనా అధికారుల శిక్షణలో కూడా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని అమిత్ షా అభిప్రాయపడ్డారు.



## నేడు ఖర్గేతో సీఎం రేవంత్ భేటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, విపక్షాల తీరుపై చర్చ జరగనున్నట్లు సమాచారం. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురవుతున్న సవాళ్లు, ప్రజల అభిప్రాయాలపై పార్టీ హైకమాండ్‌కు నివేదిక ఇవ్వనున్నారు. స్థానిక ఎన్నికలు - పార్టీ బలోపేతంపై దృష్టి ఈ సమావేశంలో ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ చేయనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. జిల్లా పరిషత్, మండలసాయి ఎన్నికల నేపథ్యంలో పార్టీ శక్తిని కేంద్రీకరించేందుకు ఏఐసీసీ నుంచి మార్గదర్శకాలు తీసుకునే అవకాశం ఉంది. పార్టీ బలోపేతానికి నాయకుల నియామకం, సామాజిక సమీకరణాలపై కూడా చర్చ జరగనుందని సమాచారం. హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం ఖర్గేతో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో పాటు మరికొందరు నేతలతో సమావేశమయ్యే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు రోజుల ఢిల్లీ పర్యటన అనంతరం రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం హైదరాబాద్‌కి తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ భేటీలు పార్టీ భవి ష్యత్ దిశను నిర్ణయించడంలో కీలకంగా మారనున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## త్వరలో ల్యాండ్ ట్రిబ్యునల్స్




తెలంగాణ ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారానికి ల్యాండ్ ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయనుంది. కలెక్టర్ స్థాయిలో న్యాయం జరగని వారు ట్రిబ్యునళ్లను ఆశ్రయించవచ్చు. రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి పెద్ద ఎత్తున దంఖాస్తులు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే భూభారతి చట్టంలో అప్పీళ్ల వ్యవస్థను పటిష్టం చేశారు. తహసీల్దార్ ఉత్తర్వులపై ఆర్డీవోకు, ఆర్డీవో ఆర్డర్ పై కలెక్టర్కు, కలెక్టర్ అప్పీల్ పై ల్యాండ్ ట్రిబ్యునల్కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. కోర్టుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా. సమస్యలు పరిష్కరించబడతాయి. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భూ వివాదాల పరిష్కారం కోసం ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలని భావిస్తుంది. త్వరలోనే వీటిని ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తుంది. భూ సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే చర్యలు భూ సమస్యలన్నింటిని.. కలెక్టర్ స్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు ప్రారంభించింది. అయితే కలెక్టర్ స్థాయిలో తమకు న్యాయం జరగలేదని భావిస్తే.. అలాంటి వారు ల్యాండ్ ట్రిబ్యునళ్లను నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి వెసులుబాటు ఉంది. భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలిస్తే రాష్ట్రంలో భూ సమస్యలు పెద్ద ఎత్తున పెండింగ్లో ఉన్నాయనే విషయం అర్థం అవుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ల్యాండ్ ట్రిబ్యునళ్ల ఏర్పాటుపై ఆలోచన చేస్తుంది. అయితే రాష్ట్రంలో ఎన్ని ల్యాండ్ ట్రిబ్యునళ్ల అవసరం ఉంది.. ప్రతి జిల్లాకు ఒక ట్రిబ్యునల్ ఉండాలా.. లేక 3, 4 జిల్లాలకు కలిపి ఒకటి ఏర్పాటు చేయాలా అనే అంశాలపై అధికారులతో చర్చించి.. దీనిపై అంతిమ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. భూమి సమస్యలపై ప్రభుత్వం చొరవ ఈ అంశంపై ఇప్పటికే అధికారులతో చర్చలు జరుపుతున్న ప్రభుత్వం.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన చేయనుంది. ఇదిలా ఉంటే..ఆర్వోఆర్2020లో అప్పీళ్ల వ్యవస్థ లేదు. దీని వల్ల సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమికి సంబంధించి ఎంత చిన్న సమస్య రిజెక్ట్ అయినా.. తప్పక సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండేది.

## జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారు



**విజయవాడ:** జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు అధికారం తమకు ఇచ్చింది జగన్, ప్రతిపక్ష నేతలపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటానికి కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలవడం మరిచిపోలేనిది తమ ప్రభు త్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని స్పష్టం. రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం ఇచ్చా రని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసం కాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్బుక్లో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కుటుంబసభ్యులతో కలవడం మరిచిపోలేనిదని చెప్పారు. క్రమశిక్షణతో ఉండాలని, ప్రకృతిని ప్రేమించాలని దేవానికి ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. రెండు రోజులపాటు పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలిశానని వివరించారు. ఆంధ్రప్రదేశ్కి మంచి చేయాలన్న తపన వాళ్లందరిలో కనిపించిందని మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాజకీయాల్లో ఎలా ఎదగాలి, కార్యకర్తలతో ఎలా మెలగాలన్న విషయాలు మోదీ చాలా చక్కగా వివరించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రధాని మోదీ సలహాలు, సూచనలను ఎప్పుడూ పాటిస్తానని చెప్పారు. ప్రధానితో దాదాపు రెండు గంటలకుపైగా జరిగిన సమావేశం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ప్రధానితో జరిగిన సమావేశం తనకు మంచి ప్రేరణ కలిగించిందని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయన్నారు.

### బాలల హక్కుల కమిషన్ నియామకాల
## దరఖాస్తులకు గడువు పొడిగింపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు చైర్మన్, సభ్యుల నియామకానికి దరఖాస్తుల గడువు పెరిగింది. ఈ మేరకు రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఓ ప్రకటన చేశారు. ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం, అభ్యర్థుల నుంచి వచ్చే స్పందన దృష్ట్యా గడువును ఈ నెల 26వ తేదీ వరకు పొగించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించాల్సిందిగా సూచించారు. గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం పోస్టు గ్రాడ్యుయేషన్ ఉండాలని పేర్కొనిన అధికారులు, ఇప్పుడు దానిని సడలించి గ్రాడ్యుయేషన్‌తో సరిపోతుందని తెలిపారు. అభ్యర్థులు దీన్ని అవకాశం గా భావించి ముందుగానే దరఖాస్తు చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌ద్వారా పూర్తి వివరాలు ఈ నియామకాల ప్రక్రియలో ఆసక్తి ఉన్న వారు పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించవచ్చు. దరఖాస్తు విధానం, అర్హతలు, ఎంపిక విధానం వంటి అన్ని అంశాలను అక్కడ వివరంగా పొందవచ్చు. పారదర్శక నియామకమే లక్ష్యం ఈ నియామకాలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు కటుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సమాజంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం కమిషన్ కీలకంగా పని చేస్తుందని, అటువంటి బాధ్యతను నిర్వహించగల అర్హత గల అభ్యర్థులే ముందుకు రావాలని సూచించారు. ఈ నియామకాల ద్వారా రాష్ట్రంలో బాలల హక్కుల పట్ల అవగాహన పెరిగేలా, సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా ఒక శక్తివంతమైన బృందం ఏర్పడనుంది. ఇది భవిష్యత్తులో రాష్ట్ర బాలల సంరక్షణకు దోహదపడనుంది. ఇలాంటి అవకాశాలను వినియోగించుకుని బాలల హక్కుల పరిరక్షణలో భాగస్వాములవ్వాలనుకునే అభ్యర్థులు ఇప్పుడే తమ దరఖాస్తును పంపించాలి.



### రాష్ట్రపతికి జన్మదిన శుభాకాంక్షలు
## తెలిపిన ప్రధాని మోదీ

నేడు (జూన్ 20) భారతదేశ తొలి ఆదివాసీ మహిళా రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారి జన్మదినం. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రముఖులు ఆమెకు హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రాజకీయ నాయకులు, సామాజిక సేవకులు, ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని మోదీ భావో



ద్వేగ ట్వీట్ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌వేదికగా రాష్ట్రపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రపతి ముర్ము జీవితం, నాయకత్వం దేశ వ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని అన్నారు. ప్రజాసేవ, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి పట్ల ఆమె అచంచలమైన నిబద్ధత అందరికీ బలాన్నిస్తుందని తెలిపారు. పేద, అణగారిన వర్గాలకు సాధి కాంత కల్పించడానికి ఆమె ఎంతో కృషి చేశారని కితాబునిచ్చారు. ఆమెకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఇతర ప్రముఖుల శుభాకాంక్షలు భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది, గవర్నర్లు, ముఖ్యమంత్రులు మరియు శాసనసభా సభ్యులు తదితర ప్రముఖులు కూడా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆగస్టు 15న మహిళా శక్తి చీరల పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15న ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేయనుంది. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే. సిరిసిల్ల నేతన్నలు జూన్ నెలాఖరుకు 50 శాతం ఉత్పత్తి పూర్తి చేయాలని శైలజారామయ్యర్ ఆదేశించారు. చేనేత కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి లభించేలా ఈ పథకం ఉద్దేశించబడింది. ప్రభుత్వం 9 కోట్ల మీటర్ల బట్టకు ఆర్డర్ ఇచ్చింది. గత బతుకమ్మ చీరల రూ.280 కోట్ల బకాయిలు చెల్లించారు. రూ.50 కోట్లతో యారన్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. పాఠశాల, అంగన్వాడీ యూనిఫాం ఆర్డర్లు కూడా అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరలు



పంపిణీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమానికి కేంద్రంగా నిలుస్తున్న సిరిసిల్ల నేతన్నలకు కీలక ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించారు. జూన్ నెలాఖరులోపు 50 శాతం ఉత్పత్తి పూర్తి చేయాలి - చీఫ్ సెక్రటరీ ఆదేశం జూన్ నెలాఖరు నాటికి 50 శాతం చీరల ఉత్పత్తిని పూర్తి చేయాలని చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ ఆదేశించారు. ఈ పథకం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు గౌరవాన్ని. చేనేత కార్మికులకు ఏడాది పొడవునా స్థిరమైన ఉపాధిని కల్పించే మహత్తర లక్ష్యంతో రూపొందించబడింది. చేనేత కార్మికులకు సంవత్సరం పొడవునా పని భద్రత కల్పించాలనే సమున్నత ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందిరా మహిళా శక్తిఖి కింద ప్రభుత్వం ఇచ్చిన ఈ ఆర్డర్ తెలంగాణ చేనేత రంగానికి ఒక గొప్ప వరం. ఏడాదికి ఏకంగా 9 కోట్ల మీటర్ల వస్త్ర ఉత్పత్తిని సాధించాల్సి ఉంది. ఇది సిరిసిల్ల, ఇతర చేనేత కేంద్రాలకు అపారమైన పని అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ఆర్డర్ను వేగవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ స్పష్టం చేశారు. ప్రతి సొసైటీకి కేటాయించిన లక్ష్యంలో 50 శాతాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో సంబంధిత సొసైటీకి కేటాయించిన ఆర్డర్ను రద్దు చేయాల్సి వస్తుందని ఆమె గట్టి హెచ్చరిక జారీ చేశారు.

# దేశంలోనే అగ్రస్థాయి ప్రాజెక్ట్ పూర్తి

ఇంజనీరింగ్ అద్భుతం.. మంగళూరు లిశిబి అండర్‌గ్రౌండ్ స్టోరేజ్ కావెర్న్ ప్రాజెక్ట్ పూర్తి! దీని ప్రత్యేకలు ఇవే.. భారతదేశంలో అతిపెద్ద భూగర్భ లిశిబి అండర్‌గ్రౌండ్ స్టోరేజ్ కావెర్న్ ప్రాజెక్ట్ మంగళూరులో పూర్తయింది. ఇది దేశ ఇంధన మౌలిక సదుపాయాల రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రస్తుతం విశాఖపట్నంలో 60 వేల టన్నుల నిల్వ సామర్థ్యంతో ఉన్న లిశిబి నిల్వ సౌకర్యం ఇప్పటివరకు దేశంలోనే అతిపెద్ద నిల్వ సౌకర్యం. మంగళూరులో నిర్మించిన ప్రాజెక్ట్ 80 వేల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంది. నిర్మాణ ప్రాసెస్ మరియు నిర్మాణ గణాంకాలు హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కోసం మేఘా ఇంజనీరింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ దీనిని అభివృద్ధి చేసింది. ఈ భూగర్భ లిశిబి అండర్‌గ్రౌండ్ స్టోరేజ్ కావెర్న్ ప్రాజెక్ట్ దేశ పెట్రోలియం నిల్వలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పుకోవచ్చు. నిల్వ, సరఫరా సామర్థం ప్రస్తుతం దేశంలో ఇలాంటి భూగర్భ లిశిబి నిల్వ ప్రాజెక్టులు రెండు మాత్రమే ఉన్నాయి, వాటిలో మంగళూరు ఒకటి. ఇంధన భద్రతను పెంచడంలో, నిరంతర సరఫరాను నిర్ధారించడంలో మంగళూరు అండర్‌గ్రౌండ్ స్టోరేజ్ కావెర్న్ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదని కంపెనీ తెలిపింది. ఈ నిల్వ సౌకర్యం ఆరు లక్షల బ్యారెళ్లు లేదా 60 మిలియన్ లీటర్ల ద్రవీకృత పెట్రోలియం వాయువును నిల్వ చేయగలదు. దీనితో పాటు ఇది 40 వేల టన్నుల ప్రొపేన్, 60 వేల టన్నుల బ్యూటేన్‌ను నిల్వ చేయడానికి రూపొందించిన రెండు ప్రత్యేక భూగర్భ గదులను కలిగి ఉంది. భారతాభ్యంతర లిశిబి నిల్వ వ్యూహం రూ.854 కోట్ల వ్యయంతో నిర్మించిన మంగళూరు భూగర్భ అండర్‌గ్రౌండ్ స్టోరేజ్ కావెర్న్ ప్రాజెక్ట్ అన్ని ప్రధాన పరీక్షా దశలను విజయవంతంగా పూర్తి చేసిందని లీనిలి ఇటీవల తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. అత్యంత కీలకమైన దశ కావెర్న్ యాక్సెప్టెన్స్ టెస్ట్ మే 9 నుండి జూన్ 6 వరకు నిర్వహించినట్లు, అది విజయవంతమైందని కంపెనీ తెలిపింది. ఈ అద్భుత ప్రాజెక్ట్ 1,083 మీటర్ల సొరంగం కలిగి ఉంది. ప్రాజెక్ట్ రెండు ప్రధాన యూనిట్లు.. శీ1, శీ2లు వరుసగా 220 మీటర్లు, 225 మీటర్ల లోతులో ఉన్నాయి. ఇంధన సరఫరాలో అంతరాయా లను తొలగించడంలో, ఇంధన సరఫరా పరంగా జాతీయ సంసిద్ధతను పెంచడంలో ఈ అండర్‌గ్రౌండ్ స్టోరేజ్ కావెర్న్ ప్రాజెక్ట్ కీలకమైన దశగా చెప్పవచ్చు. భద్రతా పర్యావరణ అంశాలు బీశిదిలి భారత ప్రజాసభ కమిటీకి తెలిపినట్లు, ప్రాజెక్ట్ పర్యావరణ హానులు, ప్రక్కన అపదులు నుంచి రక్షించేందుకు వాటర్‌కర్టెన్స్ గర్భగ్రహ అనుభూతి గణనీయంగా ఉన్నాయి. కావెర్న్ నిర్మాణ విధానం ప్రకృతిలో భద్రత గరిష్టంగా, భూకంపాలు/సబోటేజ్/ మార్గాల నుంచి రక్షణ కల్పిస్తుంది.



# సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది - హరీశ్ రావు



తెలంగాణలో సన్న వడ్ల కొనుగోలు పూర్తయినప్పటికీ రైతులకు బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన సన్న వడ్ల బోనస్ కింద రూ.1,161 కోట్లను ఇప్పటికీ రైతులకు ఇవ్వకపోవడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. రైతులకు ఇచ్చే హామీలు మరిచిపోయి ప్రభుత్వ బాధ్యతల్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తీవ్రంగా వ్యాఖ్యానించారు. సన్‌ఫ్లవర్ రైతుల నిరీక్షణ ముగిసేదెప్పుడు? హరీశ్ రావు ప్రకారం, సన్‌ఫ్లవర్ పంటను కొనుగోలు చేసిన 75 రోజులు పూర్తైనప్పటికీ, రైతులకు డబ్బులు జమ కాలేదని చెప్పారు. రైతులు ఎన్నో ఆశలతో పంటలు సాగు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం తీవ్రంగా బాధాకరమన్నారు. వెంటనే నగదు విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలు అమ్మినా డబ్బులు రాక వ్యవసాయదారులపై ఆర్థిక భారం పెరుగుతోందని హెచ్చరించారు. వానాకాలం రైతు భరోసా కూడా అడుగంటిందా? గత వానాకాలం రైతు భరోసా నిధుల విషయాన్ని ప్రస్తావించిన హరీశ్ రావు, ప్రభుత్వం మరిచిపోవడం బాధాకరమన్నారు. యాసంగిలో సగం మందికీ రైతు భరోసా అందలేదని పేర్కొన్నారు. ఇది నేరుగా రైతులపై బరువు వేయడమేనని, ప్రభుత్వం మాట తప్పకుండా తక్షణమే బకాయిలను చెల్లించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రైతులపై ప్రభుత్వం చూపే ఈ నిర్లక్ష్య వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

# మహబూబ్ నగర్లో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ కి: రేవంత్ హామీ




బ్రహ్మోస్‌తో మహబూబ్‌నగర్‌కు రక్షణ రంగ గర్వకారణం? మహబూబ్‌నగర్ జిల్లా రక్షణ రంగంలో చరిత్రాత్మక అడుగుల దిశగా సాగుతోంది. ప్రతిష్టాత్మకమైన సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి సంస్థ బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు ఈ జిల్లాలో అవకాశాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా దేవరకద్ర మండలంలోని చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి గ్రామ శివారులు ఈ దృష్టిలో కేంద్రబిందువులుగా మారాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో బ్రహ్మోస్ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం బ్రహ్మోస్ సంస్థకు అన్ని విధాలా సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ భరోసాతో మూడు రోజుల వ్యవధిలోనే సంస్థ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. ఈ స్థల పరిశీలనలో దీళిదీలి జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డా. జైతీర్థ్ జోషి, డా. జీ.ఏ. శ్రీనివాస్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. జీ.ఎ.ఎస్. సాంబశివప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి వారితో కలిసి భూ ముల పరిశీలనలో ఉన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 400 ఎకరాల ప్ర భుత్వ భూమి లభ్యం కావడం, విబీ 44 మరియు విబీ 167 మధ్యలో ఉండడం వలన రవాణా, మౌలిక సదుపాయాల పరంగా అనుకూలత ఉంది. అధికారుల అభిప్రాయం ప్రకారం, బ్రహ్మోస్ తయారీ యూనిట్‌తోపాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ఇదే సరైన స్థలమని అంచనా. డిఫెన్స్ కారిడార్ కల లకు ప్రాణం పోసే ప్రాజెక్ట్ ఈ తాజా పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు డిఫెన్స్ కారిడార్ ప్రాజెక్ట్ మళ్లీ చర్చల కేంద్రంగా మారింది. బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటు జరగడం ద్వారా కారి డార్ ప్రణాళికలకు పునరుత్సా హం లభించనుంది. యూనిట్ ఏర్పాటుతో పరిశ్రమలకు పెద్ద ప్రో త్సాహం దక్కనుంది. మిస్సైల్ తయారీకి అవ సరమైన విడిభాగాల ఉత్పత్తి కోసం అనేక చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అవకాశాల కోసం ఎదురు చూస్తున్నాయి. ఫలితంగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు అమితంగా పెరిగే అవకాశం ఉంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి, యువతకు ఉద్యోగ అవ కాశాలకు మార్గం చూపే దిశగా మారుతుంది. బ్రహ్మోస్ - భారత బ్రహ్మాస్త్రం బ్రహ్మోస్ మిస్సైల్ అనేది భారత్‌కు గర్వకారణమైన సాంకేతిక సాధ నంగా నిలిచింది. ఇది ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్. శత్రు యాంటీ మిస్సైల్ వ్యవస్థల కంటికి చిక్కకుండా, తక్కువ ఎత్తులో దూసుకెళ్లగల ఈ క్షిపణి ధ్వని వేగానికి 2.8 రెట్లు అధికంగా ప్రయాణిస్తుంది. భారత్ వద్ద ప్రస్తుతం నాలుగు రకాల బ్రహ్మోస్ క్షిపణులు ఉన్నాయి. అవి ఉపరితలం నుండి ఉపరితలానికి, ఆకాశం నుండి ఉపరితలానికి, సముద్రం నుండి ఉపరితలానికి మరియు జలాంతర్గాముల నుండి ఉపరితలానికి ప్రయోగించగలవు. ఇవి భారత రక్షణ వ్యవస్థలో కీలకమైన ఆయుధాలుగా నిలుస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ బాలాపూర్‌లో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ఉన్నా, అధిక ఉత్పత్తి అవసరాల దృష్ట్యా సంస్థ విస్తరణకు సిద్ధమైంది. ప్రత్యేకించి ఆపరేషన్ సింధూర్ వంటి యుద్ధ ప్రణాళికల అనంతరం భారత్ రక్షణ సామర్థ్యాలను మరింతగా బలోపేతం చేయాలన్న కసితో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. భవిష్యత్తును మార్చే నిర్ణయాల్లో ఒకటి బ్రహ్మోస్ సంస్థ విస్తరణ మహబూబ్‌నగర్ జిల్లాకు కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్ట్ మాత్రమే కాదు. ఇది సైనిక, ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రాంతానికి కొత్త అధ్యాయాన్ని తీసుకురాబోతుంది. కొత్త మైలురాయిని చేరనుంది. తెలంగాణలో మరిన్ని ప్రైవేట్, ప్రభుత్వ రక్షణ సంస్థల స్థాపనకు ఇది ఆదర్శంగా నిలుస్తుంది.

# ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సెక్రటేరియట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిగానే ఉద్యోగులకు మద్దతుగా కొన్ని నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేక ప్రయోజనాలు కల్పించనున్నట్లు సమాచారం. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పలుసార్లు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి వినతులు చేసుకున్న తరవాత, వారి సమస్యలపై ప్రభుత్వం స్పందించింది. ఉద్యోగుల బదిలీలు, వేతన సవరణలు, ప్రమోషన్‌లు వంటి అంశాలపై త్వరలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించనుంది. ముఖ్యంగా వాయిదా వేయబడిన బెనిఫిట్స్, పెండింగ్ అడ్డింపులు త్వరలో పరిష్కారమయ్యే అవకాశముంది. సచివాలయ వాతావరణం మెరుగుదల దిశగా చర్యలు సచివాలయ ఉద్యోగుల పనిభారం, వర్కింగ్ కండీషన్లపై ప్రభుత్వం దృష్టి సారించింది. భవిష్యత్తులో వారికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిసింది. అవసరమైతే ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి నిధులు కేటాయించనున్నట్లు సమాచారం. ఉద్యోగుల మానసిక, శారీరక ఒత్తిడి తగ్గించేలా నూతన కార్యక్రమాలూ ప్రారంభించే అవకాశముంది. మొత్తంగా చెప్పాలంటే, ఉద్యోగులకు గుడ్ న్యూస్ ఇస్తూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చురుకైన చర్యలు తీసుకుంటోంది. చంద్రబాబు ప్రభుత్వం ఉద్యోగులను బలోపేతం చేసే దిశగా ఇప్పటికే తొలి అడుగులు వేసినట్లు తెలుస్తోంది.




# బండి సంజయ్ టార్గెట్ గా ఫోన్ ట్యాపింగ్?

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ ను గత ప్రభు త్వ హయాంలో లక్ష్యంగా చేసుకుని ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఈ క్రమంలో బండి సంజయ్ సన్ని హితుడు ప్రవీణ్ రావు ఫోన్‌ను ట్యాప్ చేసిన విషయాన్ని అధికారికంగా సిట్ అధికారులు ఆయ న్ను కోరించి తెలిపారు. ఈ విషయాన్ని తెలు పుతూ ఆయనకు నోటీసులు కూడా జారీ చేసినట్లు సమా చారం. సంజయ్‌కు సమీపంగా ఉన్న ప్రవీ ణ్ రావు టార్గెట్? కీలక సందర్భాల్లో బండి సంజ య్‌కు అండగా ఉండే ప్రవీణ్ రావు ఫోన్ ట్యాప్ అయిందనే సమాచారం ఇప్పుడు రాజకీయంగా సంచలనం రేపుతోంది. ముఖ్యంగా 317 జీవోపై నిరసనలు, పదో తరగతి పేపర్ లీక్ ఘటనలు, భైంసా అల్లర్ల సమయంలో ప్రవీణ్ రావు బండి సంజయ్ వెంటే ఉన్నారని తెలుస్తోంది. ఈ నేప థ్యంలో ఆయన మాట్లాడిన సంభాషణలు ట్యాప్ చేసి నమోదు చేసినట్లు అధికారులు అనుమాని స్తున్నారు. ప్రకటన, స్టేట్మెంట్ కోరిన సిట్ అధికా రులు ప్రవీణ్ రావుకు ఫోన్ ట్యాపింగ్ విషయంపై అధికారికంగా సమాచారం ఇచ్చిన సిట్ అధి కారులు, ఈ వ్యవహారంపై స్టేట్మెంట్ ఇవ్వాలని కూడా కోరి నట్లు తెలుస్తోంది. దీంతో ఈ కేసు మ రింత వెనకటి ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచే అవ కా శాలు ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ ఘటనలపై సిట్ విచారణ కొనసాగుతుండగా, మరిన్ని రాజకీయ నేతల పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ నాదే - అజహరుద్దీన్

జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ నేత, క్రికెట్ దిగ్గజం అజహరుద్దీన్ కీలక ప్రకటన చేశారు. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరఫున తానే బరిలోకి దిగుతున్నానని స్పష్టం చేశారు. పార్టీలో వేరే వారికి టికెట్ ఇస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, అధిష్ఠానం తనకే అవకాశమిస్తుందనే పూర్తి నమ్మకం తనకుందని తెలిపారు. మాగంటి గోపినాథ్ మృతి నేపథ్యంలో ఉపఎన్నిక గతంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన మాగంటి గోపినాథ్ ఇటీవల మరణించడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ పరిస్థితుల్లో రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ప్రధాన పార్టీలలో అభ్యర్థుల ఎంపికపై చర్చలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ తరఫున 2023 ఎన్నికల్లో పోటీ చేసిన అజహరుద్దీన్ ఈ స్థానానికి బలమైన అభ్యర్థిగా కనిపిస్తున్నారు. అభిమానంతోనే కాదు, అధిష్ఠాన విశ్వాసంతో ముందుకు అజహరుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు. కానీ ఆయనకు ఉన్న పేరు, క్రికెట్ నేపథ్యం, ముస్లిం ఓటర్ల మద్దతు ఉన్న కారణంగా అధిష్ఠానం మళ్లీ ఆయనపైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాలు కూడా అజహరుద్దీన్ పేరు ప్రకటించే అవకాశాలు ఉన్నాయని అంటున్నాయి. తన అనుభవంతో పార్టీకి గెలుపు తేవాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్న దృష్టితోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



# ఆంధ్రా నుంచి చర్లపల్లి, లింగపల్లికి ప్రత్యేక రైళ్లు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి వార్త. రైల్వే ప్రయాణికులకు సౌకర్యం కల్పించేందుకు దక్షిణ మధ్య రైల్వే మరో కీలక చర్య తీసుకుంది. ప్రయాణికుల డిమాండ్, ప్రయాణ భద్రత దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ముఖ్యంగా ఏపీ నుంచి చర్లపల్లి, లింగంపల్లికి ప్రయాణించే వారికి ఈ రైళ్లు ఎంతో ఉపయోగపడనున్నాయి.జులై 5 నుంచి 2026 మార్చి 28 వరకు కాకినాడ టౌన్ - చర్లపల్లి (07447) ప్రత్యేక రైలు ప్రతి శనివారం రాత్రి 8.10కి బయలుదేరుతుంది. మరుసటి రోజు ఉదయం 8.30కి చర్లపల్లి కి వస్తుంది. ఈ రైలు కాకినాడలో ప్రారంభమై సామర్లకోట, ద్వారపూడి, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ మీదుగా చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది. జులై 6 నుంచి మార్చి 29 వరకు చర్లపల్లి - కాకినాడ టౌన్ (07448) ప్రత్యేక రైలు ప్రతి ఆదివారం రాత్రి 7.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు కాకినాడ టౌన్‌కు వస్తుంది. లింగంపల్లి రైల్వే స్టేషన్ జులై 2 నుంచి మార్చి 30 2026 వరకు కాకినాడ టౌన్ - లింగంపల్లి (07445) ప్రత్యేక రైలు ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో రాత్రి 8.10కి బయలుదేరుతుంది. మరుసటి రోజు ఉదయం 8.50కి లింగంపల్లి వస్తుంది. కాకినాడలో బయల్దేరే ఈ రైలు సామర్లకోట, రాజమహేంద్రవరం, తణుకు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, చర్లపల్లి, లింగంపల్లి రైల్వే స్టేషన్‌లలో ఆగుతుంది. జులై 3 నుంచి మార్చి 31 వరకు లింగంపల్లి - కాకినాడ టౌన్ (07446) ప్రత్యేక రైలు ప్రతి మంగళ, గురు, శనివారాల్లో సాయంత్రం 6.30కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించారు. మరికొన్ని రైళ్లు చర్లపల్లి - తిరుపతి మధ్య 26 ప్రత్యేక రైళ్లను దక్షిణమధ్య రైల్వే పొడిగించింది. జులై మొదటి వారం నుంచి జులై నెలాఖరు వరకు ఉంటాయి. కొన్ని ప్రత్యేక రైళ్లు మల్కాజ్‌గిరి, కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట్ల స్టేషన్లలో ఆగుతాయని అధికారులు తెలిపారు. మరికొన్ని రైళ్లు జనగామ, కాజీపేట, వరంగల్, నెక్కొండ, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి, రేణిగుంట్ల స్టేషన్‌లలో ఆగుతాయి అన్నారు. మరికొన్ని రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసింది దక్షిణమధ్య రైల్వే.ప్రత్యేక రైళ్లు నడిపించడంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మరింత అనుకూలంగా రైలు సేవలు అందించేందుకు రైల్వే తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ప్రయాణికులకు ఇది నిజమైన వరం అనే చెప్పాలి.



# విశాఖలో గవర్నర్‌ను కలిసిన మంత్రి నారా లోకేశ్




ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ఏర్పాటైన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ శుక్రవారం విశాఖ చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి, మంగళగిరి శాలువాతో సత్కరించిన మంత్రి లోకేశ్, తమ పార్టీ నిర్వహించిన యువగళం పాదయాత్ర లో తన అనుభవాల ఆధారంగా రూపొందించిన పుస్తకాన్ని గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య మైత్రి వాతావరణంలో కొన్ని పౌర, అభివృద్ధి అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా విశాఖలో జరుగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై మంత్రి లోకేశ్ గవర్నర్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ప్రాధాన్యం కలిగింది ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21న విశాఖపట్నంలో భారీ స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో దాదాపు 5 లక్షల మంది ప్రజలు పాల్గొననున్నారు. ప్రపంచ రికార్డు స్థాయిలో ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ ర్జాతీయ స్థాయిలో విశేష ప్రాధాన్యత సంతరించుకుంది.ప్రధాని మోదీ నగరాన్ని ఈ మహా కార్యక్రమానికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నగరంలో యోగా, భారతీయ సంప్రదాయాలను ప్రతిబింబించే హోర్డింగ్ లు, పతాకాలతో పాటు కళా ప్రదర్శనలతో నగరమంతా సంబర వాతావరణాన్ని తలపిస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. విశాఖ నగరం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.


# అంధ విద్యార్థుల పాటలకు కంటతడి పెట్టిన ద్రౌపది ముర్ము



దేశపు గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము తన జన్మదినోత్సవాన్ని ఈసారి మరపురాని సంఘటనల మధ్య గడిపారు. ఉతరాఖండ్ రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్ లో మూడు రోజుల పర్య టనలో ఉన్న ఆమె, తన పుట్టినరోజు నాడు అంధుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంధ విద్యార్థులు ఆలపించిన భావోద్వేగభరిత గీతాలు రాష్ట్రపతిని ఎంతో చలించించాయి. చిన్నారుల గానం - మాన వత్వానికి ప్రతి రూపం అంధ విద్యార్థులు కేవలం గానం మాత్రమే కాకుండా, చిన్నా రుల నిష్కల్మషమైన ప్రేమ, వారి గాన మాధుర్యానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చలించిపోయారు. వారి ప్రదర్శన సమయంలో ఆమె భావోద్వేగాన్ని ఆపుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. వైరల్ అవుతున్న వీడి యోలు ఈ భావోద్వేగ క్షణాన్ని చిత్రీకరించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా ఈ అపురూప దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. రాష్ట్రపతి స్పందన - ఇది నా జీవితంలో మరిచిపోలేని క్షణం" అనంతరం మాట్లాడిన రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము, తన ప్రజా జీవితంలో ఇది అత్యంత హత్తుకున్న క్షణాలలో ఒకటని పేర్కొన్నారు. కల్మషం లేని ఈ చిన్నారుల స్వరం, వారిలోని అంతర్గత బలం, స్ఫూర్తి మన భారతదేశ నిజమైన ఆత్మను ప్రతిబింబిస్తున్నాయి" అని ఆమె వ్యాఖ్యానించారు. విద్యార్థుల ప్రతిభను, ఈ చిన్నారుల స్వరం, వారిలోని అంతర్గత బలం, స్ఫూర్తి మన భారతదేశ నిజమైన ఆత్మను ప్రతిబింబిస్తున్నాయి" అనివారి ఆత్మవిశ్వాసాన్ని ఆమె ప్రశంసించారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. నెటిజన్లు రాష్ట్రపతి నిరాడంబరతను, చిన్నారుల ప్రతిభను కొనియాడుతున్నారు మనసుని తాకిన వేడుక ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రపతికి జన్మదినం ఒక ప్రత్యేక రాష్ట్రపతి నిరాడంబరతను, చిన్నారుల ప్రతిభను కొనియాడుతున్నారు మనసుని తాకిన జన్మదిన వేడుక ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రపతికి జన్మదినం ఒక ప్రత్యే ఘట్టంగా మారింది. అధిక పదవిలో ఉన్నప్పటికీ, ఆమెలోని మానవతా విలువలు, సహానుభూతి, వినయాన్ని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది.

# వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపులు

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు పది రోజుల ముందే ప్రవేశించినప్పటికీ, ఆరంభంలోనే భారీ వర్షాలు కురుస్తాయని ఆశపడ్డ రైతులకు నిరాశే ఎదురైంది. మే నెల చివర్లోనే కొన్ని జిల్లాల్లో వర్షం కురవడంతో రైతులు జూన్ మొదటివారంలోనే పొలాల్లో విత్తనాలు వేసేందుకు ముందుకొచ్చారు. కానీ, ఆ తర్వాత వర్షాలు కరువయ్యాయి. మబ్బులు కనిపిస్తున్నా, వాన మాత్రం పడకపోవడంతో పొలాల్లో మొలకెత్తిన విత్తనాలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పెరిగిన ఉష్ణోగ్రతలు, తగ్గిన వర్షాలు: ఖమ్మం జిల్లాలోని జూలూరుపాడు, చంద్రుగొండ మండలాల్లో అధికంగా, టేకులపల్లి, సుజాతనగర్ ,అశ్వాపురం మండలాల్లో సాధారణ వర్షపాతం సంభవించింది. మిగతా 18 మండలాల్లో లోటు వర్షపాతం నమోదు అయింది. జూన్ 1 నుంచి 18 నాటికి జిల్లావ్యాప్తంగా సాధారణ వర్షపాతం 89.20 మి.మీ నమోదు కావాల్సి ఉంది. కానీ కేవలం 43.40 మి.మీ. వర్షం కురిసింది. గతేడాది జూన్ మాసంలో సగటు కంటే ఎక్కువగా 227.60 మి.మీ. వర్షపాతం నమోదైంది. అయితే ఈసారి పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. అతిచిన్న వర్షాలు - అతిపెద్ద నష్టాలు: కరకగూడెం మండలంలో సాధారణ వర్షపాతం 97.30 మి.మీ. కాగా, ఇప్పటివరకు 2.30 మి.మీ. వర్షం మాత్రమే కురిసింది. గుండాలలో 74.40 మి.మీ.కు 10.30 మి.మీ. కురవగా, పినపాకలో 96.70 మి.మీ.కు 13.30 మి.మీ. వర్షం నమోదు అయింది. మిగతా మండలాల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురవు తున్నాయి. రైతుల పోరాటం - వర్షం పడకపో వడంతో బోర్లు ఉన్న రైతులు మోటార్ పంపులతో పంటలను నీరుపోస్తున్నారు. తదితర మండలాల్లోని రైతులు తొలకరి వర్షాలకు మొక్కజొన్న, పత్తి, పెసర విత్తనాలు నాటారు. అవన్నీ మొలకలు వచ్చాయి. వర్షాలు ముఖం చాటేయటంతో మొక్కలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. బోర్లు, మోటార్లున్న రైతులు పొలాలను తడిపేందుకు స్ప్రింక్లర్లను వాడుతున్నారు. ఏ సౌకర్యం లేని రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిస్తేనే పంటలకు ప్రాణం అన్నట్లుగా పరిస్థితులు మారాయి. కరవు ముంచుకొచ్చేనా? వాతావరణ శాస్త్రవేత్తల ప్రకారం, రుతుపవనాల ముందస్తు రాక కచ్చితంగా వర్షాల అవకాసాన్ని సూచించదు. ఎండాకాలంలో వర్షాలు, వర్షాకాలంలో ఎండలు వచ్చేంతగా పరిస్థితులు మారిపోయాయి. సాధార ణంగా నైరుతి ప్రభావం పడుతుంది. రైతులు తక్కువ నీరు అవసరమయ్యే పంటల వైపు దృష్టి సారించాలని వ్యవసాయశాఖ అధికారులు సూచి స్తున్నారు. పంటల సాగులో తగ్గుదల: వర్షాభావం వల్ల ఈ సీజన్‌లో పంటల సాగు కూడా తగ్గి పోయింది. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో పత్తి - 48,076, వరి 183, మొక్కజొన్న - 659, పెసర - 44 ఎకరాల్లో సాగు చేశారు.





# యాక్సియం4 ప్రయోగం మళ్లీ వాయిదా

ఈ నెల 22న జరగాల్సిన యాక్సియం4 అంతరిక్ష ప్రయోగం మళ్లీ వాయిదా పడింది. అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా తాజా ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇప్పటికే ఈ ప్రయోగం పలు సార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. తాజా పరిస్థితుల్లో ప్రయోగాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాసా తెలిపింది. ఫాల్కన్9 రాకెట్‌లో మరమ్మతులు ఈ ప్రయోగాన్ని స్పేస్ ఎక్స్ సంస్థ రూపొందించిన ఫాల్కన్9 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపాల్సి ఉంది. అయితే రాకెట్‌లో ఇంకా కొన్ని మరమ్మతులు మరియు సాంకేతిక తనిఖీలు పూర్తి కాలేదని నాసా పేర్కొంది. ప్రాజెక్ట్ భద్రతపై ఏమాత్రం చేయకూడదనే దృక్పథంతో ప్రయోగాన్ని తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని స్పష్టంచేసింది. త్వరలోనే కొత్త తేదీ ప్రకటన నాసా అధికారికంగా ప్రకటించిన ప్రకారం, ప్రయోగానికి సంబంధించి తాజా పరిశీలనలు పూర్తయిన వెంటనే కొత్త తేదీని వెల్లడించనుంది. అంతరిక్ష ప్రాజెక్టులకు ఖచ్చితత్వం అత్యవసరం కావడంతో, అవసరమైనంత వరకు సమయాన్ని తీసుకోవడం మామూలే. యాక్సియం4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయోగశీలులను పంపించాలన్నది ప్రధాన లక్ష్యం. అంతరిక్ష ప్రయోగాలపై ఆసక్తి ఉన్నవారు ఈ ప్రయోగంపై కన్నేసి ఉంచుతున్నారు.

# నిత్యానంద ఎక్కడున్నారో చెప్పిన శిష్యురాలు..



వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు నిత్యానంద ఎక్కడ ఉన్నాడన్న ప్రశ్నకు చివరికి సమాధానం దొరికింది. మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ముందు నిత్యానంద శిష్యురాలు అర్చన ఓ కీలక ప్రకటన చేశారు. ఆయన ప్రస్తుతం ఆస్ట్రేలియా సమీపంలోని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస అనే ప్రత్యేక దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడించారు. మదురై ఆధీనం మఠంలోకి నిత్యానంద ప్రవేశించరాదంటూ ఓ సింగిల్ బెంచ్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్‌కు సంబంధించి విచారణ జరిగింది. నిత్యానంద తరఫున శిష్యురాలు అర్చన కోర్టులో హాజరై, నిత్యానంద స్థితిగతులను వివరించారు. కైలాస గురించి క్లారిటీ ఇచ్చిన అర్చన కోర్టుకు చెప్పిన ప్రకారం, నిత్యానంద ఆస్ట్రేలియాకు దగ్గరలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాసలో స్థిరపడిపోయారు. ఇది తానే స్వయంగా ఏర్పాటు చేసుకున్న దేశమని పేర్కొన్నారు. గతంలో నిత్యానంద కైలాస అనే దేశాన్ని ప్రకటించడంతో, అది ఎక్కడ ఉంది? అక్కడికి వెళ్లాలంటే వీసా అవసరమా?" వంటి అనేక సందేహాలు వచ్చాయి. ఇప్పుడు అర్చన తెలిపిన సమాచారంతో కొంత స్పష్టత వచ్చింది. న్యాయవాది మారుస్తున్న నిత్యానంద వీటితో పాటు, నిత్యానంద తరఫున న్యాయవాదిని మార్చుకునేందుకు అనుమతి కోరారు. దీనికి ధర్మాసనం సానుకూలంగా స్పందించి, తదుపరి విచారణను వాయిదా వేసింది. ఈ పరిణామంతో నిత్యానంద, ఆయన కైలాస మళ్లీ వార్తల్లో నిలిచాయి. ఇంతకాలంగా నిత్యానంద ఎక్కడ ఉన్నాడనే ఉత్కంఠ కొనసాగింది. ఇప్పుడు మాత్రం, ఆయన కైలాస దేశంలో ఉన్నారని శిష్యురాలే చెప్పడంతో ఆ ఉత్కంఠకు కొంత వరకు తెరపడింది. అయితే, ఈ దేశం నిజంగా ఉన్నదా? అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందా? అన్న ప్రశ్నలకు మాత్రం ఇంకా సమాధానాలు రావాల్సి ఉంది.

# మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ ఉద్యోగుల కోతలు..




ప్రపంచ టెక్ రంగంలో దిగ్గజంగా పేరొందిన మైక్రోసాఫ్ట్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రెండు విడతల్లో ఉద్యోగాలను తొలగించిన ఈ సంస్థ, ఇప్పుడు మూడోసారి అదే దిశగా అడుగులు వేస్తోంది. జూలై నెల మొదటి వారంలో అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశముందని బ్లూమ్‌బర్గ్ వార్త సంస్థ విశ్వసనీయ వర్గాల సమాచారం ఆధారంగా పేర్కొంది. ఇప్పటివరకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డెవలపర్లు ఉద్యోగాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కానీ తాజా దఫా తొలగింపుల్లో విక్రయాలు విభాగం పెద్ద ఎత్తున ప్రభావితమయ్యే అవకాశముంది. మైక్రోసాఫ్ట్‌లో దాదాపు 45 వేల మంది ఉద్యోగులు సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో పని చేస్తున్నారు. వీరిలో కొంతమందిపై ప్రభావం తప్పదని భావిస్తున్నారు. ఏఐ దిశగా మైక్రోసాఫ్ట్ దృష్టి కృత్రిమ మేధ రంగంలో మైక్రోసాఫ్ట్ భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికి సంబంధించి సంస్థ అంతర్గతంగా పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. దీంతో కొంతమంది ఉద్యోగుల అవసరం తగ్గినట్లు తెలుస్తోంది. సంస్థ కొత్త ఆర్థిక సంవత్సరం జూలై నుంచే ప్రారంభం కావడంతో, ఇప్పుడే లేఆఫ్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మునుపటి కోతల పరంపర మేలోనే మైక్రోసాఫ్ట్ 6,000 మందిని తొలగించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొద్ది వారాల్లోనే మరో 300 మందిపైగా ఉద్యోగులను వదిలించింది. అంతకుముందు 2023 జనవరిలో 10 వేల మందిని తొలగించిన సంస్థ, ఇప్పుడు మళ్లీ అదే దిశగా పయనిస్తోంది. ఉద్యోగుల్లో భయం, అసంతృప్తి తరచుగా ఉద్యోగాల కోతలతో మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. నెక్స్ట్ ఎవరు?" అనే అనుమానంతో ఉద్యోగులు పని చేస్తున్నారు. టెక్ రంగంలో అభివృద్ధి జరుగుతున్నా, ఉద్యోగ భద్రత మాత్రం కనుమరుగవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇరాన్ పై అమెరికా సైనిక చర్య సరికాదన్న రష్యా




ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలోకి ప్రవేశించేందుకు అమెరికా రంగం సిద్ధం చేసుకుంటోంది. అణు కార్యక్రమాన్ని బూచిగా చూపి ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్ష కార్యాలయం నుంచి కీలక ప్రకటన వెలువడింది. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే అంశంపై రెండు వారాల్లోపు అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ క్లారిటీ ఇచ్చింది. ఇరాన్‌తో త్వరలో చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయా, లేవా అనే అంశాన్ని బట్టి అధ్యక్షుడు ట్రంప్ రెండు వారాల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ వెల్లడించారు. ఇరాన్‌తో దౌత్యపరమైన పరిష్కారానికే ట్రంప్ సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ దేశం అణ్వాయుధం సంపాదించకుండా నిరోధించడమే అధ్యక్షుడి తొలి ప్రాధాన్యమని ఆమె తెలిపారు. స్పందించిన రష్యా మరోవైపు అమెరికా సైనిక చర్య వార్తలపై రష్యా స్పందించింది. ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధంలో అమెరికా సైనిక జోక్యానికి దిగడం సరికాదని, ఇది అత్యంత ప్రమాదకరమని హెచ్చరించింది. ఈ అంశంపై మధ్యవర్తిత్వానికి సిద్ధమని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. ఇరుదేశాల మధ్య ఒప్పందం అనేది టెహ్రాన్ యురేనియం సుసంపన్నతను నిషేధించడం, అణ్వాయుధాలను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని తగ్గించడంపైనే ఉంటుందని కరోలిన్ లీవిట్ చెప్పారు. అధ్యక్షుడు ట్రంప్ ఎల్లప్పుడూ దౌత్యపరమైన పరిష్కారం కోసమే ఆలోచిస్తారని, ఆయన ప్రధాన శాంతికర్త అని తెలిపారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో అమెరికా తాము తీసుకునే నిర్ణయాన్ని సిద్ధం చేసుకుంటోంది. రెండు వారాల వ్యవధిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్యపై నిర్ణయం తీసుకోనున్నారు. బెంజమిన్ నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు జారీ ఆయన బలం ద్వారా శాంతిని నెలకొల్పే అధ్యక్షుడని, ఏ సమస్యకైనా దౌత్య పరిష్కారం ఉంటే దాన్నే ఆయన ఎంచుకుంటారని అన్నారు. అయితే భయపడరని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్‌లోని ప్రధాన ఆసుపత్రిపై ఇరాన్ క్షిపణి దాడులు చేయడంపై ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. టెహ్రాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వార్నింగ్ ఇచ్చారు. తాము అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తుంటే, వాళ్లు మాత్రం అమాయకులే లక్ష్యంగా ఆసుపత్రులపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెతన్యాహు వ్యాఖ్యలు: ఇరాన్ అమాయకులపై దాడులు చేస్తోంది" హెచ్చరిక: ఇది వారి దేశానికి భారీ మూల్యం తీసుకొస్తుంది" తాము లక్ష్యంగా చేసేది అణు కేంద్రాలు కానీ, ఇరాన్ లక్ష్యం ప్రజలు, ఆసుపత్రులు.

# ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధం..పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా?



పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. ఈ రెండు దేశాల మధ్య వైరం రోజురోజుకూ మరింత పెరిగి యుద్ధ స్థితికి చేరిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు సైతం అప్రమత్తమవుతున్నాయి. ఈ యుద్ధంలోకి అమెరికా, చైనాలు రంగంలోకి దిగనున్నాయనే వార్తలు వస్తుండటం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ యుద్ధం మరింత తీవ్రం అయితే అంతర్జాతీయ చమురు ధరలపై ఈ యుద్ధం ప్రభావం తీవ్రంగా ఉంటుందని ఇప్పటికే నిపుణులు అంచనా వేశారు. దీంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే దేశంలోనూ పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేంద్రమంత్రి స్పష్టం ఈ నేపథ్యంలోనే ఇవన్నీ ఊహాగానాలకు తెరదించుతూ కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్పందించారు. అంతర్జాతీయంగా చమురు ధరలపై ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం ప్రభావం ఉంటుందని హర్దీప్‌సింగ్ పూరీ అంగీకరించినప్పటికీ, ప్రస్తుతానికి ఎటువంటి ముప్పు లేదని తేల్చి చెప్పారు. పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా, నియంత్రణలోనే ఉన్నాయని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా చమురు కొరత లేదని, ఈ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని తెలిపారు. అంతర్జాతీయం గా చమురు ధరలు పెరిగితే భారత్‌లోనూ పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతాయని జరుగుతున్న ప్రచారంపై హర్దీప్ సింగ్ పూరీ క్లారిటీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి జూన్ 13వ తేదీ నుంచి ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, ఇది అంతర్జాతీయంగా బ్యారెల్ చమురు ధర పెరగడం ఖాయమని వార్తలు వస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా భారత్‌లోనూ పెట్రోల్, డీజిల్ ధరలపై పెంపు పక్కా అనే ఊహాగానాలను హర్దీప్ సింగ్ పూరీ కొట్టిపారేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చెలరేగుతున్న వేళ తీవ్ర అనిశ్చితి వాతావరణం ఏర్పడిందని అయితే ఈ పరిస్థితి నుంచి బయటపడగలమనేనమ్మకం కేంద్ర ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతానికైతే దేశంలో చమురు ధరల్లో ఎలాంటి మార్పు లేదని చెప్పిన కేంద్రమంత్రి అంతర్జాతీయంగా చమురుకు కొరత కూడా లేదని అందుకే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# పెళ్లి కాకపోయినా నాకు 100 మంది పిల్లలున్నారు.. టెలిగ్రామ్ సిఇఓ సంచలన వ్యాఖ్యలు




డిజిటల్ కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అంతర్జాతీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. తనకు ఇంకా పెళ్లి కాకపోయినప్పటికీ 100 మందికి పైగా సంతానం ఉన్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా తనకు ముగ్గురు ప్రియురాళ్లు ఉండగా వారికి ఆరుగురు పిల్లలు ఉన్నారని, అలాగే తాను వీర్యదానం చేయడం వల్ల పుట్టిన మరో 100 మంది పిల్లలు ఉన్నారని చెప్పుకొచ్చారు. అయితే తన 20 బిలియన్ డాలర్ల సంపదను సొంత పిల్లలతో పాటు బయోలాజికల్ సంతానానినికి కూడా పంచేస్తానంటూ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే వీలునామా కూడా రాసినట్లు చెప్పారు. ఈ అసాధారణ నిర్ణయం టెక్ ప్రపంచంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. లాభాపేక్ష లేని సంస్థ పావెల్ దురోవ్ తన 40వ ఏటనే వీలునామా రాయడానికి గల కారణాలను కూడా వివరించారు. స్వేచ్ఛలను పరిరక్షించే తన పనిలో ప్రమాదాలు ఉన్నాయని, శక్తివంతమైన దేశాలతో సహా చాలా మంది శత్రువులు తనకు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అందుకే తన పిల్లలను రక్షించుకోవడానికి, టెలిగ్రామ్ తన విలువలకు కట్టుబడి ఉండేలా చూసుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తన తర్వాత టెలిగ్రామ్‌ను ఒక లాభాపేక్ష లేని సంస్థ (నాన్‌ప్రాఫిట్ ఫౌండేషన్) అని, అది గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ వంటి తన విలువలను కొనసాగిస్తుందని దురోవ్ స్పష్టం చేశారు. దాదాపు 15 సంవత్సరాల క్రితం ఒక స్నేహితుడికి సహాయం చేయడానికి దురోవ్ స్పెర్మ్ డొనేషన్ చేయడం ప్రారంభించారు. దీని ఫలితంగా 12 దేశాలలో 100 మందికి పైగా పిల్లలు జన్మించారు. ఇక తనకు మొత్తంగా ముగ్గురు సహజీవన భాగస్వాములు ఉండగా వారందరికీ పిల్లలు ఉన్నారు. సంపద అందుబాటులో ఇలా ఆరుగురు సంతానం సొంత పిల్లలు కాగా, 100 మందికి బయోలాజికల్ తండ్రి అయ్యారు. ఈక్రమంలోనే తన సొంత పిల్లలతో పాటు స్పెర్మ్ డొనేషన్ ద్వారా జన్మించిన పిల్లలు అందరినీ సమానంగా చూస్తానని దురోవ్ నొక్కి చెప్పారు. తన మరణానంతరం వారందరూ ఐక్యంగా ఉంటారని ఆశిస్తున్నానని తెలిపారు. దురోవ్ తన వీలునామాలో మరో ముఖ్యమైన షరతు కూడా పెట్టారు. తన పిల్లలకు 30 సంవత్సరాల పాటు తన సంపద అందుబాటులో ఉండదని పేర్కొన్నారు. వారు స్వతంత్రంగా జీవించాలని, సొంత మార్గాలను ఏర్పరచుకోవాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా తన పిల్లలు కష్టపడి తమకంటూ ఒక గుర్తింపును ఏర్పరచుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. టెక్ ప్రపంచంలో ఒక విజేతగా, అలాగే వ్యక్తిగత జీవితంలో ఒక వినూత్న ఆలోచనాపరుడిగా పావెల్ దురోవ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

# స్వల్ప లాభాల్లో స్టాక్ మార్కెట్లు



దేశీయ మార్కెట్లు శుక్రవారం స్వల్ప లాభాలతో ప్రారంభమయ్యాయి. ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు, ట్రంప్ నిర్ణయాలపై దృష్టిపెట్టిన ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటిస్తున్నాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. సెన్సెక్స్ దాదాపు 200 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 24,800 మార్క్ దాటింది. అటు గత కొన్ని రోజులుగా పెరుగుతోన్న ముడిచమురు ధరలు నేడు కాస్త దిగొచ్చాయి. చమురు ధరలు తగ్గుదల ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 187.73 పాయింట్లు పెరిగి 81,549.60 వద్ద, నిఫ్టీ 48.65 పాయింట్ల లాభంతో 24,841.90 వద్ద కొనసాగుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 15 పైసలు బలపడి 86.58గా ట్రేడ్ అవుతోంది. నిఫ్టీ టాటా మోటార్స్, ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బీఐ, డాక్టర్ రెడ్డీస్ షేర్లు రాణిస్తున్నాయి. హీరో మోటార్స్, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్ షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. ఆసియాపసిఫిక్ మార్కెట్ల పరిస్థితి ఆసియాపసిఫిక్ మార్కెట్లు శుక్రవారం మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ 0.14శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 200 సూచీ 0.61శాతం నష్టాల్లో ఉండగా.. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 0.56శాతం, దక్షిణ కొరియా కోస్పి 0.65శాతం మేర లాభాల్లో కొనసాగుతున్నాయి. జూన్ టీన్త్ సెలవు కారణంగా గురువారం అమెరికా మార్కెట్లకు సెలవు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ చమురు ధర శుక్రవారం 2 శాతం తగ్గి 77.22 డాలర్లుగా ఉంది.




# యుద్ధంతో కుప్పకూలుతున్న రష్యా అర్థిక వ్యవస్థ



రష్యా ఆర్థిక వ్యవస్థ సంక్షోభపు అంచుల్లోకి చేరుకుంది. 2022 నుండి ఉక్రెయిన్ పై సైనిక దాడితో విరుచుకుపడుతోంది రష్యా. ప్రస్తుతం రష్యా ఆర్థిక వ్యవస్థ గడ్డు పరిస్థితుల్లో ఉందని దేశ ఆర్థిక మంత్రి మాగ్జిమ్ రెషెట్నికోవ్ తెలిపారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదికలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. దీనిపై రష్యా త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందని తర్వాత తిరిగి లేవడం కష్టమని హెచ్చరించారు. మహమ్మారి నుండి రష్యన్ ఆర్థిక వ్యవస్థ మాంద్యం వైపు అడుగులు వేస్తూనే ఉంది. గత మూడు సంవత్సరాలుగా రెండు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. దీనికి తోడు ప్రపంచ దేశాలు విధించిన ఆంక్షల వల్ల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితం కావడం మొదలైంది. ఉక్రెయిన్ తో యుద్ధం వల్ల ద్రవ్యోల్బణం బాగా పెరిగింది. ఈ యుద్ధం కారణంగా ద్రవ్యోల్బణం అదుపులో ఉండేదుకు వడ్డీ రేట్లు పెంచడం జరిగింది. అయినా సరే ద్రవ్యోల్బణం 2024లో 9.5 శాతం ఉండగా.. 2025లో 9.8 శాతంగా ఉంది. 2025 మొదటి త్రైమాసికంలో రష్యా ఆర్థిక వృద్ధి 1.4 కి పడిపోయింది. కాగా 2022 తర్వాత ఈ నెలలో రష్యా వడ్డీ రేట్లను తగ్గించింది. దీని వల్ల రుణం తీసుకునే ఖర్చు 21 శాతం నుండి 20 శాతానికి తగ్గింది. అయినప్పటికీ వ్యాపారవేత్తలు రుణాలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారు. రష్యాలో అధిక వడ్డీ రేట్లు దేశంలో కొత్త పెట్టుబడులను నిరోధిస్తున్నాయని తెలుస్తోంది. తద్వారా దేశ ఆర్థిక వృద్ధి మందగిస్తోందని వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. 2025 మొదటి త్రైమాసికంలో రష్యా ఆర్థిక వృద్ధి 1.4 కి పడిపోయింది. ఇది 2024లో 4.5 ఉండగా.. 2021లో 4.3 నుండి తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధంపై విధించిన పాశ్చాత్య ఆంక్షల కారణంగా ఈ పతనం ఏర్పడింది. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా..ఇది అధిక వ్యయంతో పాటుగా రష్యా ఆర్థిక సంక్షోభానికి దారితీసింది. 2025 నాటికి రష్యా రక్షణ వ్యయం దాని బిడిశిలో 8 మించిపోతుందని అంచనా వేశారు. ఇది సోవియట్ కాలం తర్వాత అత్యధిక స్థాయి అని గణాంకాలు చెబుతున్నాయి ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా.. 2023లో రష్యా తన రక్షణ వ్యయాన్ని భారీగా పెంచింది. 2025లో రష్యన్ పార్లమెంట్ రూ. 10 లక్షల 67 వేల కోట్ల (126 బిలియన్ డాలర్లు) రక్షణ బడ్జెట్‌ను ఆమోదించింది. మాంద్యం అంచున రష్యా ఈ పరిస్థితులు ఇలా ఉంటే.. 2022 ఉక్రెయిన్ దాడి తర్వాత రష్యన్ సెంట్రల్ బ్యాంక్‌కు చెందిన 300 బిలియన్ల డాలర్ల ఆస్తులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు దేశాలు స్తంభింపజేశాయి. రష్యా సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఎల్వీరా నబియుల్లినా మాట్లాడుతూ.. ఇక్కడి వ్యాపార పరిస్థితులు చూస్తుంటే.. మనం ఇప్పటికే మాంద్యం అంచున ఉన్నామని సూచిస్తున్నాయని అన్నారు. ఇక రష్యాలో అతిపెద్ద బ్యాంకు స్బేర్‌బ్యాంక్ మొదటి డిప్యూటీ సీఈఓ అలెగ్జాండర్ వేద్యాఖిన్ ఈ వారం రాయిటర్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. రష్యా యొక్క కఠినమైన ద్రవ్య విధానం ఆర్థిక వ్యవస్థకు మాంద్యం ప్రమాదాన్ని కలిగిస్తుందన్నారు. యుద్ధం కారణంగా పౌరులు దేశం విడిచివెళ్లిపోతున్నారు. ఆ విషయంలో కాళ్లబేరానికి వచ్చినట్లేనా.. దేశంలో బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు, గుడ్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. యుద్ధం కారణంగా చాలా మంది పౌరులు దేశం విడిచివెళ్లిపోతున్నారు. దీని వల్ల కార్మికుల కొరత ఏర్పడింది. మెరుగైన అవకాశాల కోసం ప్రజలు కూడా వలసపోతున్నారు. ఇది ఉత్పత్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడి కారణంగా 2024 వరకు 45 కి పైగా దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. రష్యా ఆర్థిక వ్యవస్థ చమురు, గ్యాస్ ఎగుమతిపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఎగుమతుల నుండి వచ్చే ఆదాయం పలు దేశాల ఆంక్షలతో భారీగా తగ్గింది.

# అందమైన తెహ్రాన్ మరో గాజాలా మారనున్నదా?



పెట్రోలు బంకులు, బేకరీల ముందు పొడవాటి క్యూలు ఉన్నాయి. దేశ రాజధాని నగరాన్ని వదిలి వెళ్లే వారితో రహదారుల మీద కారులు బారులు తీరాయి. చీకటి పడితే చాలు నిస్తేజం, భయం ఆవహిస్తోంది. ఇజ్రాయెల్ హఠాత్తుగా వైమానిక దాడులు చేయడంతో తెహ్రాన్ ప్రజలు ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నారు. నగర ప్రజలు భయం, ఆందోళన, అయోమయం, నిస్సహాయత.. ఇలా రకరకాల భావోద్వేగాల సంఘర్షణలో ఉన్నారు. మేం రాత్రిళ్లు నిద్ర పోవడం లేదు" అని 21ఏళ్ల మ్యూజిక్ స్టూడెంట్ ఒక ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా యాప్ ద్వారా నాకు చెప్పారు. అందరూ వెళ్లిపోతున్నారు. నేను వెళ్లడం లేదు. పారిపోవడం కంటే మన ఇంట్లో ఉండి చనిపోవడం గౌరవప్రదం అని మా నాన్న చెప్పారు" అని ఆయన తెలిపారు. దోన్యా, ఆమె అసలు పేరు వెల్లడించడానికి ఇష్టడలేదు. ఇరాన్ మీద ఏ దేశానికి కూడా శ్రద్ధ లేదు ఇరాన్ లో తాను ద్వేషించే ప్రభుత్వానికి, ఇజ్రాయెల్ కు మధ్య జరుగుతున్న యుద్ధంలో చిక్కుకున్న అనేక మంది ఇరానియన్లలో ఆమె కూడా ఒకరు. గాజా లో ఇజ్రాయెల్ విధ్వంసాన్ని ఆమె ప్రసార మాధ్యమాల ద్వారా చూసివున్నారు. మా అందమైన తెహ్రాన్ గాజాలా మారడానికి ఎంత మాత్రం ఒప్పుకోను" అని ఆమె అన్నారు. మత బోధకుడి నాయకత్వానికి వ్యతిరేకంగా తిరగబడాలన్న ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పిలుపుపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఇజ్రాయెల్ మమ్మల్ని కాపాడాలని మేము కోరుకోవడం లేదు. ఇరాన్ మీద ఏ దేశానికి కూడా శ్రద్ధ లేదు. అలాగని మేము ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కూడా కోరుకోవడం లేదు" అని ఆమె చెప్పారు. ఇరాన్ సైనిక అధికారులు మరణిస్తున్నారు ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సైనిక అధికారులు మరణించడం చూసి తనకు చాలా ఉత్సాహంగా అనిపించిందని మరో మహిళ చెప్పారు. అంతటి శక్తిమంతులకి అలా జరుగుతుందని తానెప్పుడూ అనుకోలేదని ఆమె అన్నారు. వాళ్లు చాలా శక్తిమంతులు అనే ముద్ర ఒక్కసారిగా చెరిగిపోయింది" అని ఆమె చెప్పారు. అయితే, రెండో రోజు దాడుల్లో సాధారణ ప్రజలు చనిపోయారని తెలిసినప్పుడు, నాలాంటి వాళ్లు కూడా చనిపోతారని తెలిశాక, కాస్త బాధగా.. భయంగా అనిపించింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల్లో ఇరాన్ 220 మంది పౌరులు చనిపోయారు జీవితంలో తొలిసారి మరణం గురించి ఆలోచించడం మొదలుపెట్టానని ఆమె చెప్పారు. శుక్రవారం నుంచి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 220 మంది పౌరులు చనిపోయారని, వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులు ఉన్నట్లు ఇరాన్ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో, ఇరాన్ దాడుల వల్ల తమ దేశంలో 24 మంది చనిపోయారని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ్రాయెల్ దాడులు ఇరానియన్లలో చీలిక తెచ్చాయని ఆమె అన్నారు. ఇరాన్ పాలకులకు జరిగిన నష్టం చూసి కొంతమంది సంతోషిస్తున్నారని, అలాంటి వారిని చూసి మరికొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆమె చెప్పారు. టైటానిక్ నౌక పరిస్థితిలా ఇరాన్ వుంది ఇరాన్‌లో ప్రస్తుత పరిస్థితి, టైటానిక్ నౌక మంచు కొండను ఢీ కొట్టినప్పుడు ఎలా ఉందో అలాగే ఉంది" అని ఆమె చెప్పారు. కొంతమంది పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నారు. కొంతమంది ఇది అసలు సమస్యే కాదని చెబుతున్నారు. మరికొంతమంది డ్యాన్స్ చేస్తున్నారు." ఇరాన్‌లో మతాధికారుల పాలనను ఆమె ఎప్పుడూ వ్యతిరేకిస్తూ వచ్చారు. అయితే నెతన్యాహు తమ దేశానికి చేస్తున్నది మాత్రం క్షమించరానిదని" ఆమె అన్నారు. ఈ దాడుల్ని వ్యతిరేకిస్తున్న వారు లేదా సమర్థిస్తున్నవారు, ఎవరైనా కావొచ్చు. చెప్పారు. ఇరానియన్లకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు విదేశాల్లో ఉంటున్న ఇరానియన్లు కూడా తాజా పరిణామాలపై ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఇరానియన్ల పరిస్థితి ఏంటో చెప్పడం చాలా కష్టం" అని లీడ్స్‌కు చెందిన మహిళా హక్కుల కార్యకర్త, పరిశోధకురాలు డోర్రేహ్ ఖటిబిహిల్‌చెప్పారు. ఆమె ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రభుత్వ వ్యతిరేకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రజల్ని వేధిస్తూ, చిత్రహింసలు పెడుతున్న పాలకులనిస్సహాయత చూసి మీకు సంతోషంగా ఉండవచ్చు. అయితే, దాడుల్లో ప్రజలు చనిపోతున్నారు. ఇది తీవ్రమైన మానవ విపత్తుకు దారితీస్తుంది" అని ఆమె చెప్పారు. అసలేం జరుగుతుందనే దాని గురించి ఇరానియన్లకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త

నీ తప్పు లేకున్నా.. నిన్ను ఎవరైనా
బాధపెడితే నీకు ప్రతీకారం తీర్చుకోవడం
చాతకాకపోయినా వారికి కాలం
తప్పకుండా శిక్ష విధిస్తుంది

\- భగవద్గీత

# 8 వసంతాలు మూవీ ఎలాఉందంటే?




ఈ రోజుల్లో తెరపై మనం ఎక్కువగా చూస్తున్నవి – భీకర యాక్షన్ సన్నివేశాలు,హద్దులు దాటిన హింస, ఏర్లుగా పారే రక్తపాతాలే కనిపిస్తున్నాయి. ఓ నదిలా పారే ప్రేమ కథ, పిల్లగాలిలా వీచే స్వచ్ఛమైన ప్రణయ గీతాలు, గుండెల్ని బరువెక్కించే భగ్న ప్రేమ కథ లు రావడం లేదు. ఇలాంటి తరుణంలో ఓ స్వచ్ఛమైన ప్రేమ కథను అసలు ప్రేమ నిర్వచనాన్ని చెప్పేందుకు ఫణీంద్ర నర్సెట్టి 8 వసంతాలు మూవీ తీసారు. మరి ఈ చిత్రం ఎలా ఉందో, ఆడియెన్స్‌కి నచ్చిందో లేదో రివ్యూ లో తెలుసుకుందాం.కథేంటంటే 8 వసంతాలు చిత్రంలో కథ వెదకడం కంటే ఇదొక ప్రయాణం అని చెప్పడం సబబు.శుద్ధి అయోధ్య (అవంతిక సనీల్ కుమార్) పని పట్ల అకింత భావం, ఏదైనా సాధించగల పట్టుదల, కొండంత ధైర్యం, అంతులేని సాహసాన్ని ప్రదర్శించే ఓ యువ రచయిత్రి. రచనలే కాదు బరిలోకి దిగితే ఎవరినైనా కింద పడగొట్టగల యోధురాలు. మార్షల్ ఆర్ట్స్, బ్లాక్ బెల్ట్‌లో శుద్ధి ఆరి తేరిన వ్యక్తి. తండ్రి దూరమైన బాధల్లోంచి రాసిన పుస్తకంతో శుద్ధి గొప్ప రచయితగా మారుతుంది. నదిలా ప్రవహిస్తున్న శుద్ధి జీవితంలోకి వరుణ్ (హను రెడ్డి) వచ్చి దారి మారేలా చేస్తాడు. అప్పటి వరకు తన ప్రపంచంలో తాను బతుకుతున్న శుద్ధిని ప్రేమలోకి దించుతాడు. చివరకు వరుణ్ తన స్వార్థాన్ని చూసుకుని శుద్ధిని నడి రోడ్డున వదిలేసి వెళ్తాడు. స్వాభిమానం, ఆత్మ గౌరవం ఉన్న శుద్ధి ఏం చేస్తుంది? శుద్ధి జీవితంలో సంజయ్ (రవి దుగ్గిరాల) పాత్ర ఏంటి? 8 వసంతాల్లో జరిగిన మార్పులు ఏంటి? ఈ కథలో శుద్ధి స్నేహితులు కార్తిక్, అనిత పాత్రలు ఏంటి? అన్నది కథ.విశ్లేషణ జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తన మృదుత్వం కోల్పోకుండా ధైర్యంగా నిలబడిన ఓ అమ్మాయి కథే 8 వసంతాలు. ఒక ప్రేమకథకు కావాల్సిన మంచి సంగీతం, సాహిత్యం, విజువల్ బ్యూటీ అన్నీ సినిమాకి వున్నాయి. ప్రధాన పాత్రలు రచయితలు కావడం వలన కథకు ఓ పోయెట్రీ టచ్ కూడా దొరికింది. ఆలోచింపజేసే సంభాషణలు కుదిరాయి.అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగు పదంతో టైటిల్ వచ్చి చాలా కాలమే అవుతుంది. ఫణీంద్ర ఈ కథతో తన నాలెడ్జ్ మొత్తాన్ని ప్రదర్శించాలని అనుకున్నాడేమో. అందుకే ప్రతీ డైలాగ్, ప్రతీ సీన్‌ను తనలోని భావాన్ని, అనుభవాన్ని అంతా జోడించి ఓ పోయెటిక్‌గా మలిచాడు. కొన్ని చోట్ల కవి భావం అర్థం అవుతుంది. ఇంకొన్ని చోట్ల ఆ భావం ఎక్కువైందన్న ఫీలింగ్ కలుగుతుంది. మరి కొన్ని చోట్ల ఇప్పుడు ఇంత అవసరమా? అని అనిపిస్తుంది.

# రామ్ చరణ్ గారాలపట్టి క్లీంకార రెండో పుట్టినరోజు



తల్లిదండ్రులైన నాటి నుండి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరియు ఉపాసన దంపతులు తమ గారాలపట్టి, మెగా వారసురాలు క్లీంకార విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చిన్నారి క్లీంకార ముఖాన్ని ఎప్పుడు చూపిస్తారోనని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నా, ఈ దంపతులు మాత్రం ఆ విషయంలో గోప్యతను పాటిస్తున్నారు. ఉపాసన సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ తమ కుటుంబానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తుంటారు. అయితే, క్లీంకార ఫోటోలను పంచుకునేటప్పుడు మాత్రం ఆమె ముఖం కనిపించకుండా ఎమోజీలతో కవర్ చేస్తుంటారు. దీనితో క్లీంకార ముఖాన్ని చూసేందుకు అభిమానుల ఆసక్తి మరింత పెరుగుతూ వస్తోంది.క్లీంకార రెండో పుట్టినరోజు వేడుక.. పులిపిల్లకు క్లీంకార పేరు!ఈరోజు, జూన్ 20, 2025, చిన్నారి క్లీంకార రెండో పుట్టినరోజు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని ఉపాసన ఒక ఆసక్తికరమైన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. హైదరాబాద్‌లోని జూలో ఒక తెల్ల పులిపిల్లతో దిగిన ఫోటోను ఆమె పంచుకున్నారు. అంతేకాదు, ఈ సందర్భంగా వారు ఆ పులిపిల్లను దత్తత తీసుకున్నట్లు, దానికి తమ చిన్నారి పేరు మీద క్లీంకార అని పేరు పెట్టినట్లు వెల్లడించారు. వన్యప్రాణుల సంరక్షణకు తాము మద్దతిస్తున్నాము" అంటూ ఉపాసన ఈ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ వార్త నెట్టింట క్షణాల్లో వైరల్‌గా మారింది. క్లీంకార పుట్టినరోజుకు ఇంతకంటే మంచి గిఫ్ట్ ఉండదని అభిమానులు ప్రశంసిస్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణ పట్ల రామ్ చరణ్ ఉపాసన దంపతులకు ఉన్న నిబద్ధతను ఈ చర్య స్పష్టం చేస్తోంది. ఒక ప్రముఖ జంటగా వారు తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో సానుకూల ప్రభావాన్ని చూపుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.మీడియా కన్ను.. రహస్యంగా క్లీంకార ఫేస్!రామ్ చరణ్, ఉపాసన దంపతులు తమ చిన్నారి క్లీంకారతో ఎప్పుడూ బయటకొచ్చినా, మీడియా కెమెరాలు వారి చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. ముఖ్యంగా క్లీంకార ముఖాన్ని ఫోటో తీసేందుకు మీడియా ప్రతినిధులు ఎంతగానో ప్రయత్నిస్తుంటారు. అయితే, వారు ఎంత ప్రయత్నించినా, ఇప్పటివరకు చిన్నారి క్లీంకార ముఖం మాత్రం బహిర్గతం కాలేదు. తల్లిదండ్రులు ఇద్దరూ తమ చిన్నారి గోప్యత విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇది వారి వ్యక్తిగత నిర్ణయం అయినప్పటికీ, క్లీంకార ఫేస్ రివీల్ అయ్యే క్షణం కోసం అభిమానులు మాత్రం ఆశగా ఎదురుచూస్తున్నారు. భవిష్యత్తులో క్లీంకారను పూర్తిస్థాయిలో చూసే అవకాశం ఎప్పుడు వస్తుందో చూడాలి.

# ఫస్ట్ ఎవరు ఆడాలో మార్గనిర్దేశం చేసిన కార్తీక్, అశ్విన్



ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా మరికొద్ది గంటల్లో ఐదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందే జట్టు కాంబినేషన్‌పై చర్చలు ఊపందుకున్నాయి. ముఖ్యంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో,ఈ సిరీస్‌లో టీమిండియా ఎలా రాణిస్తుందనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రోహిత్ వారసుడిగా టీమిండియా టెస్ట్ టీమ్ సారథ్య బాధ్యతలను శుభ్‌మన్ గిల్ అందుకున్నాడు. ఈ సిరీస్‌తోనే అతని కెప్టెన్సీ కెరీర్ మొదలవ్వనుంది. టీమిండియా కాంబినేషన్‌తో పాటు కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు? ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్లు దినేశ్ కార్తీక్, రవిచంద్రన్ అశ్విన్‌లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. తమిళనాడుకు చెందిన సాయి సుదర్శన్‌ను మూడో స్థానంలో ఆడించాలని సూచించారు. ఇలా చేస్తేనే జట్టుకు ప్రయోజనమని, అతన్ని ఖచ్చితంగా తుది జట్టులో ఆడించాలని పేర్కొన్నారు.ఆల్‌రౌండర్ ముందుగా దినేశ్ కార్తీక్ మాట్లాడుతూ కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్‌లను ఓపెనర్లుగా ఆడించాలని తెలిపాడు. సాయి సుదర్శన్ ను ఫస్ట్ డౌన్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బరిలోకి దిగాలని చెప్పాడు. వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ ఐదో స్థానంలో కరుణ్ నాయర్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయాలని తెలిపాడు. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఏడో స్థానంలో శార్దూల్ ఠాకూర్ 8వ స్థానంలో ఆడాలని తెలిపారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి పేరును దినేశ్ కార్తీక్ విస్మరించాడు. అతని కంటే శార్దూల్ బెస్ట్ ఆప్షన్ అని అభిప్రాయపడ్డాడు. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలను కార్తీక్ ఎంచుకున్నాడు.దినేశ్ కార్తీక్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో అశ్విన్ ఒకే ఒక్క మార్పు చేశాడు. అది కూడా కరుణ్ నాయర్‌ను ఐదో స్థానంలో రిషభ్ పంత్‌ను ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయించాలని చెప్పాడు. అశ్విన్ కూడా నితీష్ కుమార్ రెడ్డి పేరును విస్మరించడం గమనార్హం.బ్యాటింగ్ ఇటీవల జరిగిన ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో రాణించడంతో అతనికే తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.దినేశ్ కార్తీక్ ప్లేయింగ్ ఎలెవెన్: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రిషభ్ పంత్(కీపర్, వైస్ కెప్టెన్), కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ , ప్రసిధ్ కృష్ణ.అశ్విన్ ప్లేయింగ్ ఎలెవన్: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కరుణ్ నాయర్, రిషభ్ పంత్(కీపర్, వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ.

# టాస్ ఓడిన గిల్.. తొలి టెస్ట్‌లో భారత్ ఫస్ట్ బ్యాటింగ్

ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా లీడ్స్ వేదికగా ప్రారంభమైన తొలి టెస్టులో టీమిండియా జట్టు శుభ్‌మన్ గిల్ నేతృత్వంలో ఫస్ట్ బ్యాటింగ్ చేయనుంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకోవడం గమనార్హం. ఈ మ్యాచ్ ద్వారా టీమిండియా యువ కెప్టెన్ గిల్ తన టెస్ట్ కెప్టెన్సీ కెరీర్‌ను ప్రారంభిస్తున్నాడు.టాస్ అనంతరం గిల్ మాట్లాడుతూ, మేము టాస్ గెలిస్తే మేమూ ఫీల్డింగ్‌కే వెళ్లేవాళ్లం," అని తెలిపారు. ఆకాశంలో మేఘాలు ఉండటంతో పిచ్‌పై మాయిశ్చర్ ఉండవచ్చునన్న అంచనాతో ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకుంది. గిల్ సేనలో ఈ మ్యాచ్ ద్వారా యువ బ్యాటర్ సాయి సుదర్శన్ టెస్ట్ అరంగేట్రం చేయడం విశేషం. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో అద్భుతమైన ఫార్మ్‌లో కనిపించిన సాయి తన ఎంపికకు న్యాయం చేయాల్సిన సవాల్‌ను ఎదుర్కొంటున్నాడు.బౌలింగ్ శార్దూల్ ఠాకూర్ కూడా తుది జట్టులో స్థానం సంపాదించాడు. ఇంగ్లండ్ జట్టులో పోప్‌కు స్థానం కల్పించినట్లు కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. బౌలింగ్ యూనిట్‌లో వోక్స్, కార్సేలు చోటు సంపాదించారు.ఈ జట్టులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేని లోటును భర్తీ చేయాల్సిన బాధ్యత యువతపై ఉంది. గిల్ సేన తొలి మ్యాచ్ నుంచే తమ ప్రదర్శనతో సమర్థత నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది.



# ధనుష్ చాలా రోజులకి హిట్ కొట్టాడుగా.. కుబేర రివ్యూ ?




ధనుష్ నటించిన తాజా చిత్రం కుబేరా తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన బైలింగ్వల్ చిత్రం. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో, మొదటిసారి ధనుష్‌తో పాటు టాలీవుడ్ సీనియర్ హీరో అక్కినేని నాగార్జున కీలక పాత్రలో కనిపించనున్నారు. కథానాయికగా రష్మిక మందన్నా నటించిన ఈ చిత్రంలో జిమ్ సార్బ్, సయాజీ షిండే, సునయన, హరీష్ పెరాడి తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషించారు.ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందించగా, ఎడిటింగ్ కార్తిక శ్రీనివాస్, సినిమాటోగ్రఫీ నికేత్ బొమ్మిరెడ్డి అందించారు.కథ సంగ్రహం కుబేరా కథ ఓ సాధారణ వ్యక్తి అసాధారణ మార్పు పొందిన నేపథ్యంలో సాగుతుంది. కథలో అత్యంత కీలకంగా మారే అంశాలు: ధనం, శక్తి, ఆశ, ద్వంద్వ నీతి, విమోచన కోసం నడిపే పోరాటం. ఈ అంశాల చుట్టూ కథ తిరుగుతుంది.జిమ్ సార్బ్ పాత్రలో కనిపించే నీరజ్ అనే బిజినెస్ టైకూన్ – దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకులను ఒక లక్ష కోట్ల రూపాయల లంచంతో అందర్నీ కొనేస్తాడు. బంగాళాఖాతంలో నూతనంగా కనుగొన్న ఆయిల్ రిజర్వుల నియంత్రణను చేజిక్కించుకోవాలని కుట్ర పన్నుతాడు. ఈ భారీ ఆపరేషన్‌ను రహస్యంగా నిర్వహించేందుకు దీపక్ అనే మాజీ సీబీఐ అధికారిని సాయం కోరుతాడు.ఈ కుట్రలోకి అనుకోకుండా ధనుష్ పోషించిన దేవా పాత్ర ప్రవేశిస్తుంది. దేవా,దీపక్ మధ్య సన్నివేశాలు కథను ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దుతాయి. అయితే ఇదే సమయంలో కథలోకి ప్రవేశించే సమీరా పాత్ర కథను మలుపుతిప్పే విధంగా ఉంటుంది.సమీరా అసలు పాత్ర ఏమిటి? ఆమె ఎవరి వైపుగా నిలుస్తుంది? అనేది ఆసక్తికరంగా మారుతుంది.టెక్నికల్ ప్రదర్శన అంశాలు ఈ చిత్రంలో ప్రధానంగా ధర్మం, నీతి, కర్తవ్యపరమైన విలువలు ఎంత అవసరమో చూపించారు. నీరజ్ ఆఖరికి విజయవంతమవుతాడా? దీపక్ తన మునుపటి సత్యవంతమైన గతాన్ని ఎందుకు విడిచిపెట్టి నీరజ్ పక్కన చేరాడు? దేవా పాత్ర ఎలాంటి ప్రభావం చూపిస్తుంది? అన్నదే కథలో ప్రధాన డైలెమా. ధనుష్ పోషించిన పాత్రలో ట్రాన్స్‌ఫర్మేషన్, నటనలో చూపించిన లోతైన భావప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. నాగార్జున పాత్రలో ఉన్న మిస్టీరియస్ వాతావరణం కూడా సినిమాకు ఆకర్షణగా మారుతుంది. రష్మిక పాత్రలోని ట్విస్ట్ క్లైమాక్స్‌ను ముందుగా ఊహించలేనంతగా మలచారు.కుబేరా చిత్రాన్ని ఒక కమర్షియల్ థ్రిల్లర్‌గా మాత్రమే కాకుండా, విలువల విషయంలోనూ ప్రశ్నలు రేపే కథగా నిలిచే అవకాశంఉంది.

# విరాట్ స్థానాన్ని భర్తీ చేయడానికి సిద్ధమన్న శుభ్‌మన్ గిల్



టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెస్ట్ క్రికెట్‌కు స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వీడ్కోలు పలికిన నేపథ్యంలో, భారత జట్టు కొత్త మార్గంలో అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నాలుగో స్థానాన్ని భర్తీ చేయబోతున్నానని గిల్ వెల్లడించాడు."విరాట్ లేని లోటును భర్తీ చేయడం సులువు కాదు. కానీ ఆ స్థానంలో తాను పూర్తిస్థాయిలో న్యాయం చేయడానికి ప్రయత్నిస్తానని" స్పష్టం చేశాడు.హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశాడు.ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు సిద్ధమైంది. శుక్రవారం లీడ్స్ వేదికగా ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కూడా ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు దక్కాయి. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌తోనే గిల్ కెప్టెన్సీ కెరీర్ ప్రారంభం కానుంది.సారథ్య బాధ్యతలు తొలి టెస్ట్ నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ గురువారం మీడియాతో మాట్లాడాడు. ఈ సిరీస్ కోసం తాను విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ప్రత్యేకంగా కలిసానని, ఇక్కడి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నానని వెల్లడించాడు. దేశానికి సారథ్యం వహించడం ఏ ఆటగాడికైనా దక్కే అత్యున్నత గౌరవం. టీమిండియా సారథ్య బాధ్యతలు దక్కడం సంతోషంగా ఉంది. కోహ్లీ రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన నాలుగో స్థానంలో నేను బ్యాటింగ్ చేస్తాను. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. కెప్టెన్‌గా జట్టులో మంచి వాతావరణాన్ని సృష్టించడంపై ఫోకస్ పెట్టాను. యువ ఆటగాళ్లకు అండగా నిలవడం వారు నిలకడగా రాణించేలా ప్రోత్సహించడం కెప్టెన్‌గా నా లక్ష్యం.తుది జట్టు కూర్పుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. క్రికెట్ గురించి ఇప్పటికే రెండు, మూడు కాంబినేషన్స్‌ను సిద్ధం చేసుకున్నాం. పిచ్ కండిషన్స్‌ను బట్టి తుది నిర్ణయం తీసుకుంటాం. ఇంగ్లండ్‌లోని వాతావరణం పిచ్‌పై ప్రభావం చూపుతుంది. రోహిత్, విరాట్ కోహ్లీలతో నేను మాట్లాడాను. ఐపీఎల్ సందర్భంగా వారిని కలిసాను. ఇంగ్లండ్‌లో తమ అనుభవాలను వారు నాతో పంచుకున్నారు. ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో మేం ఆడబోయే బ్రాండ్ ఆఫ్ క్రికెట్ గురించి తెలియాలంటే ఆగస్ట్ వరకు ఆగాల్సిందే. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవడం అనేది ఐపీఎల్ టైటిల్ కంటే ఎక్కువ. ఐపీఎల్ ప్రతీ ఏడాది జరుగుతుంది. కానీ విదేశీ గడ్డపై కెప్టెన్‌గా సిరీస్ గెలిచే అవకాశం తరుచుగా రాదు.అని శుభ్‌మన్ గిల్ నవ్వుతూ సమాధానమిచ్చాడు.




# కరుప్పు నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్


తమిళ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకుని, తెలుగు ప్రేక్షకులకు కూడా అత్యంత ఆప్తుడైన నటులలో సూర్య ఒకరు. ఆయన సినిమా వస్తుందంటే, అది తెలుగులో కూడా విడుదలవుతుందనే నమ్మకం ప్రేక్షకులకు ఎప్పుడూ ఉంటుంది. ఇప్పటికే తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో ఒక సినిమా చేస్తున్న సూర్య, తాజాగా తమిళ కమెడియన్ మరియు దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో రూపొందుతున్న తన 45వ సినిమాతో వార్తల్లో నిలిచాడు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ సినిమాకు కరుప్పు అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు చిత్రబృందం వెల్లడించింది. కరుప్పు అంటే తమిళంలో నలుపు అని అర్థం. ఈ టైటిల్ వెనుక ఒక ప్రత్యేకమైన కథ లేదా అర్థం ఉండవచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సూర్య గత చిత్రాలలో చాలావరకు విలక్షణమైన, లోతైన పాత్రలలో కనిపించారు. ఈ కరుప్పు అనే టైటిల్ కూడా అలాంటి ఒక చీకటి లేదా తీవ్రమైన కథాంశాన్ని సూచిస్తుందేమోనని ఊహాగానాలు సాగుతున్నాయి. ఫస్ట్‌లుక్ పోస్టర్ కూడా చాలా ఆసక్తికరంగా ఉండటంతో, ఈ సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి.ఆసక్తికర కలయిక: సూర్య – ఆర్జే బాలాజీ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో సూర్య నటించడం అనేది నిజంగా ఒక ఆసక్తికరమైన కలయిక. ఆర్జే బాలాజీ సాధారణంగా తన కామెడీ టైమింగ్‌కు ప్రసిద్ధి. అయితే, ఆయన దర్శకత్వంలో సూర్య వంటి సీరియస్ నటుడు నటించడం, పైగా కరుప్పు వంటి టైటిల్‌తో రావడం ప్రేక్షకులలో ఉత్సుకతను రేకెత్తిస్తోంది. కాబట్టి, ఈ చిత్రానికి యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. సాయి అభ్యంకర్ తనదైన శైలిలో సంగీతంతో సినిమాకు ప్రాణం పోయగలడని విశ్లేషకులు చెబుతున్నారు. సూర్య, ఆర్జే బాలాజీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మరియు సాయి అభ్యంకర్ కలయికలో వస్తున్న ఈ కరుప్పు సినిమా ప్రేక్షకుల అంచనాలను ఏ మేరకు అందుకుంటుందో చూడాలి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు.

# 3-1 తేడాతో గెలవడం పక్కా : సచిన్ టెండూల్కర్



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి కలిగిస్తున్నాయి.ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా భారత జట్టు ఆడబోయే ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు సంబంధించి తన అభిప్రాయాన్ని వెల్లడించిన మాస్టర్ బ్లాస్టర్ భారత్ విజయంపై ధీమా వ్యక్తం చేశాడు. భారత్ జట్టు ఈ సిరీస్‌ను 31 తేడాతో గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఈ సిరీస్ భారత టెస్ట్ క్రికెట్‌లో ఒక కొత్త అధ్యాయానికి ఆరంభాన్ని సూచిస్తుందన్న అభిప్రాయాన్ని ఆయన పంచుకున్నారు.భారత టెస్ట్ క్రికెట్ లో నవశకం ఆరంభమవుతున్న తరుణంలో స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత జరుగుతున్న తొలి సిరీస్ ఇదే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో నేటి నుంచి ప్రారంభంకానున్న తొలి టెస్టులో యువ ఆటగాళ్లతో కూడిన నూతన బ్యాటింగ్ లైనప్ బరిలోకి దిగనుంది.యువతలో ఉన్న ఎనర్జీ ఇది టీమిండియాకు ఎంతో కీలకమైన సిరీస్. ఎందుకంటే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన దిగ్గజాల తరువాత, ఇది మొదటి పెద్ద సిరీస్. ఈ నేపథ్యంలో టీమిండియా యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని జట్టుపై భారీ భారం ఉంటుంది. అయినా సరే, యువతలో ఉన్నఎనర్జీని దృష్టిలో పెట్టుకుని ఈ టెస్ట్ సిరీస్‌లో విజయం సాధించగలరని సచిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సచిన్ టెండూల్కర్ మాట్లాడుతూ, "ఈ సిరీస్‌లో భారత్ 31 తేడాతో గెలుస్తుందని నేను భావిస్తున్నాను" అని ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు. జస్ప్రీత్ బుమ్రా పనిభారంపై కొన్ని ఆందోళనలు ఉన్నప్పటికీ, ఈ పర్యటనలో అతడే భారత జట్టుకు ప్రధాన పేస్ బౌలర్ అవుతాడని సచిన్ అభిప్రాయపడ్డాడు.సహాయక బౌలర్లు ఇంగ్లాండ్ పర్యటనలో జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్రను సచిన్ వివరిస్తూ "భారత బౌలింగ్ విభాగం చాలా వరకు బుమ్రా ప్రదర్శనపైనా, అతనికి మిగతా బౌలర్లు ఎలా సహకరిస్తారన్న దానిపైనా ఆధారపడి ఉంటుంది. బుమ్రా నిస్సందేహంగా మన ప్రధాన బౌలర్. అతడితో పాటు నా అనుభవం ప్రకారం ప్రసిద్ధ్ కృష్ణ మంచి ఫామ్‌లో ఉన్నాడు. అర్ష్‌దీప్ సింగ్, శార్దూల్ ఠాకూర్, నితీశ్ రెడ్డి వంటివారు సహాయక బౌలర్లుగా ఉంటారు. 2007లో రాహుల్ ద్రవిడ్ కెప్టెన్సీలో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ గెలిచిన భారత జట్టులో సచిన్ సభ్యుడిగా ఉన్నాడు. ఆ సిరీస్ తర్వాత భారత్ ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ గెలవలేదు. సచిన్ టెండూల్కర్ 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్‌కు కొన్ని సలహాలు కూడా ఇచ్చారు. శుభ్‌మన్ గిల్ 32 మ్యాచ్‌లు ఆడిన తర్వాత భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గా మారాడు.విజయవంతం ఈ పర్యటనలో శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ప్రదర్శన చేస్తారని సచిన్ టెండూల్కర్ నమ్ముతున్నారు. ఇంగ్లండ్ లో విజయవంతం కావడానికి సచిన్ టెండూల్కర్ సూత్రాన్ని కూడా వివరించారు. అక్కడి పరిస్థితులు బ్యాటింగ్ చేయడానికి కఠినంగా ఉంటాయని ఆయన అన్నారు.భారత్ తరఫున ఆడటం ఒక పెద్ద బాధ్యత అని సచిన్ టెండూల్కర్ పేర్కొన్నారు. నేను కొన్ని పేర్లు మరిచిపోయి ఉండొచ్చు. హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ కూడా ఉన్నారు. మన బౌలింగ్ దళం సమతూకంగా ఉందని నేను భావిస్తున్నాను. మనం ఖచ్చితంగా మంచి ప్రదర్శన చేస్తామని ఆశిస్తున్నాను" అని సచిన్ తెలిపాడు.ప్రజలకు అతనిపై భారత్ కోసం ఆడటమే ఒక బాధ్యత అని ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా ఆ పరుగులు చాలా అమూల్యమైనవని తెలిపారు. 11వ నంబర్ కూడా వేరే సామర్థ్యంలో బాధ్యతను నిర్వర్తిస్తుందన్నారు. ఆ(నంబర్ 4) బాధ్యతను గిల్ నిర్వర్తించగలడని ప్రజలు నమ్మడం మంచి విషయమన్నారు. ప్రజలకు అతనిపై ఉన్న అంచనాలు సానుకూల సంకేతమని ఎందుకంటే ప్రజలకు అతనిపై నమ్మకం ఉందన్నారు. గిల్ ఏదైనా ప్రత్యేకంగా చేస్తాడని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానని సచిన్ టెండూల్కర్ స్పష్టం చేశారు.

# ధావన్ దుర్యోధనుడి అవతారంలో..చాహల్ శకునిగా సందడి




శిఖర్ ధావన్, యుజ్వేంద్ర చాహల్ అనే పేర్లు వినగానే మనకు క్రికెట్ మైదానంలో వారి జోష్, వినూత్న ఆటతీరు గుర్తుకు వస్తుంది. కానీ ఇటీవల వారు చూపించిన మరో కోణం మాత్రం అభిమానులను ఆశ్చర్యపరిచేలా చేసింది. మైదానంలో కేవలం వికెట్లు పడగొట్టడానికే కాదు, ప్రేక్షకులను నవ్వించడానికీ వీరికి సమర్థత ఉందని మరోసారి నిరూపించారు. తాజాగా శిఖర్ ధావన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఓ వీడియోను పంచుకున్నారు, ఇది ఇప్పుడు సోషల్ మీడియా లో తెగ వైరల్ అవుతోంది.ఈ వీడియోలో శిఖర్ ధావన్ దుర్యోధనుడు"గా, యుజ్వేంద్ర చాహల్ శకుని మామ"గా దర్శనమిచ్చారు. ఇద్దరూ మహాభారతంలోని ఒక ఐకానిక్ డైలాగ్‌పై అద్భుతమైన అభినయం ప్రదర్శించారు. ఇద్దరు ఆటగాళ్ల సాంప్రదాయ రాజ వస్త్రధారణ, హావభావాలు చాలా శక్తివంతంగా ఉన్నాయి.వేల సంఖ్యలో దీనికి సంబంధించిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వీడియో పోస్ట్ చేసిన వెంటనే ఇన్‌స్టా, ట్విట్టర్‌లలో అభిమానులు సరదాగా స్పందించడం ప్రారంభించారు. అభిమానులు వారి వీడియోపై మీమ్స్ చేయడం కూడా ప్రారంభించారు. ఈ వీడియోను ఇప్పటివరకు లక్షలాది మంది చూశారు. వేల సంఖ్యలో లైక్‌లు వచ్చాయి. అభిమానులు మీమ్స్‌ని సృష్టించి, వారి నటనను అసలు టీవీ నటీనటులతో పోల్చారు. చాలా మంది వారి పోస్ట్‌లపై వ్యాఖ్యానిస్తూ, క్రికెట్ శకుని, దుర్యోధనుడు తిరిగి వచ్చారు" అని రాశారు.యాక్టింగ్ క్లిప్ శిఖర్ ధావన్,యుజ్వేంద్ర చాహల్ మైదానంలోనే కాదు, మైదానం బయట కూడా తమ సరదా శైలితో

# విశాఖకు కాగ్నిజెంట్

విశాఖ నగరానికి గ్లోబల్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ భారీ బహుమతిగారూ.1,582.98కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు పొందిన తర్వాత విశాఖలో ప్రపంచ స్థాయి ఐటీ / ఐటీఈఎస్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా పలు రంగాల్లో, ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో యువతకు అవకాశాలు పెరిగేలా చూస్తున్నారని అధికారులు వెల్లడించారు.8 వేల మందికి ఉద్యోగ అవకాశాలు – స్థానికులకు పెద్ద ఊరట ఈ ప్రాజెక్టు పూర్తయ్యాక కాగ్నిజెంట్ క్యాంపస్‌లో దాదాపు 8,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అలాగే పరోక్షంగా మరికొన్ని వేల మంది ఉపాధిని పొందనున్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి,ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ఇది కీలకంగా మారనుంది. ఇది విశాఖను ఐటీ హబ్‌గా మలచే దిశగా ముందడుగు కావడం విశేషం.21 ఎకరాల భూమి కేవలం 99 పైసలకే – ప్రభుత్వ ప్రత్యేక ఆఫర్ఈ ఐటీ ప్రాజెక్టు కోసం విశాఖలోని కాపులుప్పాడలో 21.31 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాగ్నిజెంట్ సంస్థకు కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకు కేటాయించేందుకు అంగీకరించింది.